




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 4 | మంగళవారం 21 జనవరి 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 4 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 21 TUESNDAY JANUARY 2025 PAGES : 8 Rs :2-00


## చంద్రబాబు పారిశ్రామికవేత్త అని చాలామందికి తెలియదు: నారా లోకేశ




న్యూఢిల్లీ : దావోస్ పర్యటనకు వెళ్లిన ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు జ్యూరిచ్ లో ఎన్ఆర్ఐలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పారిశ్రామికవేత్తలు ఏపీకి ఎందుకు రావాలని అడిగితే, మా బ్రాండ్ సీబీఎన్ అని ఒకటే మాట చెబుతానని అన్నారు. "సీబీఎన్ పేరు చెప్పగానే ప్రపంచంలో ఏ కంపెనీ గేట్లు అయినా తెరుచుకుంటాయి... అదీ సీబీఎన్ సత్తా. చంద్రబాబునాయుడు ఒక పారిశ్రామికవేత్త అనే విషయం చాలామందికి తెలియదు. నాలుగు కంపెనీలను స్థాపించి మూడు ఫెయిలయ్యాక, హెరిటేజ్ విషయంలో సక్సెస్ అయ్యారు"అని లోకేశ్ వివరించారు.

**అందుకు చంద్రబాబే ఉదాహరణ!**

బాబుగారిని అరెస్టు చేసి జైలులో పెట్టినపుడు కూడా ఆయన ఎక్కడా అధైర్య పడలేదు. జీవితంలో ఆటుపోట్లు ఉంటాయి, నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడితే అంతిమంగా విజయం లభిస్తుందనడానికి చంద్రబాబు గారే ఉదాహరణ. గత ఎన్నికల్లో కలసికట్టుగా పోరాడి 94శాతం సీట్లు సాధించాం. గత అయిదేళ్లలో అమరావతి ఉద్యమం కొనసాగించాం. ఉక్రెయిన్ లో తెలుగు వారిని సురక్షితంగా తీసుకువచ్చాం. పార్టీ ఆఫీసులో ఎంపవర్ మెంట్ సెంటర్ ఏర్పాటుచేసి ట్రైనింగ్ ఇచ్చాం. నేను మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి అయ్యాక ఓంక్యాప్ ను ప్రక్షాళన చేయాలని నిర్ణయించాం. ఓవర్ సీస్ లో బ్లూకాలర్ జాబ్స్ కోసం ఒకప్పుడు చంద్రబాబుగారే ఓంక్యాప్ ను ప్రారంభించారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలన్నదే చంద్రబాబు లక్ష్యం. చంద్రబాబు గారితో పనిచేయడం అంత తేలికైన పనికాదు. ఎన్నికల సమయంలో ప్రవాసాంధ్రులు సెలవుపెట్టి భారత్ కు వచ్చి కూటమి విజయానికి కృషిచేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర పునర్నిర్మాణానికి పనిచేయాల్సి ఉంది. కలసికట్టుగా పనిచేసి అయిదేళ్లలో ప్రపంచానికి ఎపి అంటే ఏమిటో చేసి చూపిద్దాం. చట్టాలను ఉల్లంఘించిన వారిపై చర్యలకు వెనకాడం. రెడ్ బుక్ పని మొదలైంది, పూర్తిచేసే బాధ్యత నాది.... అని లోకేశ్ స్పష్టం చేశారు.

## దావోస్‌లో కలుసుకున్న తెలుగు రాష్ట్రాల సీఎంలు..



దావోస్ : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల అరుదైన కలయికకు సంబంధించిన ఫొటో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. విదేశీ పెట్టుబడుల కోసం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి విదేశాల్లో పర్యటిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమం లోనే వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు మంత్రి శ్రీధర్ బాబు, అధికా రుల బృందంతో సీఎం రేవంత్ రెడ్డి దావోస్ కు వెళ్లారు. ఇదే సదస్సులో పాల్గొనేం దుకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, మంత్రి నారా లోకేశ్ తో కలిసి దావోస్ కు వెళ్లారు.విమానాశ్రయంలో సీఎం చంద్రబాబు, మంత్రులకు యూరప్ టీడీపీ ఫోరం సభ్యులు, ప్రవాసాంధ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ క్రమంలో విమానాశ్రయంలోనే ఉన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని చంద్రబాబు కలుసుకున్నారు. ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మర్యాదపూర్వకంగా పలకరించుకున్నారు. మంత్రుల బృందంతో కలిసి ఎయిర్ పోర్ట్ లో ఫొటోలు దిగారు. తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబు భుజంపై ఏపీ సీఎం చంద్రబాబు చేతులేసి, షేక్ హ్యాండ్ ఇస్తూ దిగిన ఫొటో ప్రస్తుతం వైరల్ గా మారింది. అనంతరం రెండు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వివిధ పెట్టుబడులపై ఇరువురు సీఎంలు చర్చించుకున్నారు.




## ఇంటి స్థలాల పంపిణీ ముహూర్తం ఫిక్స్

అమరావతి: ఏపీ ప్రభుత్వం మరో ఎన్నికల హామీ అమలు దిశగా కసరత్తు చేస్తోంది. కూటమి అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పుడు అమలు కార్యాచరణ సిద్ధం చేస్తున్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున మంజూరుకు ప్రతిపాదనలు తయారు అవుతున్నాయి. పంపిణీకి ముహూర్తం సైతం ఖరారు చేసారు. గ్రామ. .పట్టణ ప్రాంతాల్లో వేర్వేరుగా అమలు చేస్తుండటంతో అధికారులు తుది మార్గదర్శకాలు రూపొందిస్తున్నారు.

**ఉగాదికి ముహూర్తం** : కూటమి ప్రభుత్వం పేదలకు ఇంటి స్థలాల పంపిణీకి సిద్దమవుతోంది. వచ్చే ఉగాది నుంచి పట్టాలు లబ్దిదారులకు ఇవ్వాలని సూత్ర ప్రాయంగా నిర్ణయించింది. గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల చొప్పున మంజూరుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఎక్కడైనా భూమి లభ్యత లేని పట్టణ ప్రాంతాల్లో జీ౦3 విధానంలో టిడ్కో గృహాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అదే సమయంలో పట్టణాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమించుకుని ఇళ్లు నిర్మించుకున్న పేదలకు ప్రస్తుతం 100 చదరపు గజాల వరకు ఉచితంగా క్రమబద్ధీకరిస్తుండగా దాన్ని 150 గజాలకు పెంచాలని తాజాగా నిర్ణయించారు

**అధికారుల కసరత్తు** : ఈ నిర్ణయం మేరకు ఇంటి స్థలాల పంపిణీ మార్గదర్శకాల రూప కల్పన కోసం అధికారులు కసరత్తు మొదలు పెట్టారు. స్థలాల కేటాయింపులో బీపీఎల్ రేఖకు దిగువన ఉన్న

## అసంఘిటిత రంగ కార్మికులందరికీ ఉచిత ప్రమాద బీమా....




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 20: అసంఘటిత రంగ కార్మికులందరికీ అధికారులు ఉచిత ప్రమాద బీమా సభ్యత్వ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశించారు. వివిధ సంక్షేమ పథకాల అమలు తీరుపై జిల్లా అధికారులతో కలెక్టరేట్ పి జి ఆర్ ఎస్ హాల్లో సోమవారం ఆయన సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ-శ్రమ పోర్టల్ ద్వారా ప్రమాద బీమా ఉచిత సభ్యత్వ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. 16 నుండి 60 సంవత్సరాల లోపు వయస్సు ఉన్న వారంతా పేర్లు నమోదు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు, వలస కార్మికులు, రిక్షా కార్మికులు, ఇళ్లలో పని చేసేవారు, మత్స్యకారులు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు, చిరు వ్యాపారులు, తోపుడుబండ్ల వ్యాపారులు, ఈ ఎస్ ఐ, ఈపీఎఫ్ సభ్యత్వం లేని వారు, ఆదాయ పన్ను పరిధిలోకి రానివారంతా అర్హులేనన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పేర్లను నమోదు చేసుకోదల్చినవారు సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాలు, కామన్ సర్వీస్ సెంటర్లు, కార్మిక శాఖ కార్యాలయంలోనూ, లేదా నేరుగా %వంప్ష్రతీథుఎఖజూ.స్త్రశీజ.×అ% ద్వారా తమ పేర్లు నమోదు చేసుకోవచ్చన్నారు. పేర్ల నమోదుకు ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా, ఆధార్ కార్డునకు అనుసంధానమైన మొబైల్ నెంబర్ ను వెంట తీసుకువెళ్లాలన్నారు. ఆన్ లైన్ లో దరఖాస్తు పంపగానే సభ్యత్వం పొందినట్లు యు ఏ ఎన్ నెంబర్ వస్తుందన్నారు. ఈ నెంబర్ ను అసంఘిటిత రంగ కార్మికులు భద్రపరుచుకోవాలన్నారు. లబ్ధిదారులకు సామాజిక భద్రతతో పాటు ఇతర సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించినా, పూర్తి అంగవైకల్యం ఏర్పడినా రూ.రెండు లక్షల ఆర్థిక సహాయం అందుతుందన్నారు. పాక్షికంగా అంగవైకల్యం ఏర్పడితే ఒక లక్ష రూపాయలు ఆర్థిక సహాయం వస్తుందన్నారు. ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో ప్రభుత్వ ఆర్థిక సహాయం అందుతుందన్నారు. వలస కార్మికులైన వారు ఇతర రాష్ట్రాల్లో రేషన్ కార్డు పొంది ఇక్కడ జీవనం సాగిస్తుంటే జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా రేషన్ కార్డు పొందే సౌకర్యం ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఏదైనా ప్రమాదానికి, విపత్తునకు గురైతే డి.ఆర్.డి.ఏ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. ఫిర్యాదు చేసే సమయంలో యు.ఏ.ఎన్ నెంబర్ ను తెలియజేయాలన్నారు. ఈ పథకం కింద 4,81,711 మందికి బీమా వర్తింప చేయాలని లక్ష్యాలను నిర్దేశించినట్లు వివరించారు. ఇప్పటికే 2,97,169 మంది తమ పేర్లు నమోదు చేసుకున్నారని తెలిపారు. మిగిలిన 1,84,542 మంది అసంఘటిత కార్మికులను నమోదు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అసంఘటిత కార్మికులందరూ ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్, రెవెన్యూ డివిజన్ అధికారి పి గ్లోరియా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాబోయే సీఎం లోకేశ్ అంటూ జ్యూరిచ్ లో మంత్రి భరత్ ప్రసంగం... మండిపడిన చంద్రబాబు



స్విట్జర్లాండ్ లోని జ్యూరిచ్ లో తెలుగు కమ్యూనిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ప్రసంగం సీఎం చంద్రబాబును ఆగ్రహానికి గురిచేసింది. భవిష్యత్తులో ఏపీ ముఖ్యమంత్రి నారా లోకేశ్ గారే అంటూ భరత్ ప్రసంగించారు. ఎవరు కాదన్నా ఇది జరిగి తీరుతుందనే కోణంలో ఆయన వ్యాఖ్యానించారు. ఇదే వేదికపై ఉన్న సీఎం చంద్రబాబు... మంత్రి భరత్ పై మండిపడ్డారు. వ్యక్తిగత అభిప్రాయాలు ఇలాంటి వేదికలపై మాట్లాడొద్దని హెచ్చరించారు. ఎక్కడికి వచ్చి ఏం మాట్లాడుతున్నారు మీరు... మనం వచ్చిన పనేమిటి... మీరు మాట్లాడుతున్నదేమిటి... అసందర్భ ప్రసంగాలు చేయొద్దని మందలించారు. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేయొద్దని స్పష్టం చేశారు. కాగా, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్, కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ఉన్నారు.

### జగన్ బెయిల్ రద్దుపై రఘురామ పిటిషన్ పై..

## సుప్రీంకోర్టులో కీలక పరిణామం

**కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని మార్చిన సుప్రీంకోర్టు రిజిస్ట్రీ**

**జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి కేసుల బదిలీ**

**సీబీఐ, నిందితులు కుమ్మక్కయ్యారన్న రఘురామ తరపు న్యాయవాది**



అమరావతి: వైసీపీ అధినేత జగన్ బెయిల్ రద్దు, మరో ధర్మాసనానికి కేసుల బదిలీకి సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు దాఖలు చేసిన పిటిషన్ కు సంబంధించి కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మార్చింది. గతంలో విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం నుంచి జస్టిస్ వీవీ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనానికి మార్చింది.గత 12 ఏళ్లుగా ట్రయల్ ఒక్క అడుగు కూడా ముందుకు సాగలేదని జస్టిస్ నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్ర శర్మ ధర్మాసనం ముందు రఘురామ తరపు న్యాయవాది శ్రీనివాసన్ వాదించారు. గత పదేళ్లుగా ఒక్క డిశ్చార్జ్ అప్లికేషన్ ను కూడా డిస్పోజ్ చేయలేదని చెప్పారు. సీబీఐ, నిందితులు కుమ్మక్కై కేసును ఒక్క అడుగు కూడా కదలనీయడం లేదని అన్నారు. డిశ్చార్జ్ పిటిషన్లపై ఎలాంటి నిర్ణయాలను వెలువరించకుండానే ఐదుగురు జడ్జీలు బదిలీ అయ్యారని... ఒక్క డిశ్చార్జ్ పిటిషన్ పై కూడా నిర్ణయం వెలువరించకుండానే జడ్జిలు బదిలీ కావడంలో కుట్రకోణం దాగి ఉందని చెప్పారు. ఈ నేపథ్యంలోనే కేసు విచారణను వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామని... అయితే బదిలీ సాధ్యం కాదని గత విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని... అందువల్ల కేసు విచారణ పూర్తి స్థాయిలో జరగాలని కోరుకుంటున్నట్టు రఘురామ న్యాయవాది తెలిపారు.గత పదేళ్లుగా జగన్ బెయిల్ పై ఉన్నారని... సుప్రీంకోర్టు, హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినప్పటికీ ట్రయల్ లో జాప్యం జరుగుతోందని... కేసులో వాదనలు వినిపించేందుకు కొంత సమయం కావాలని సీబీఐ తరపున న్యాయవాది కోరారు. ఈ కేసును హైకోర్టు మానిటర్ చేస్తోందని... కేసు అక్కడ పెండింగ్ లో ఉందని జగన్ తరపు న్యాయవాది ముకుల్ రోహత్గి తెలిపారు. ఈ క్రమంలో విచారణను వచ్చే సోమవారానికి ధర్మాసనం వాయిదా వేసింది.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు సి ఐ దొర రాజు



మండపేట( రాయల్ జర్నలిజం) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండపేట మండలం మండపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ద్వారపూడి లారీ యూనియన్ ఆఫీస్ కు చెందిన లారీ ఓనర్స్ మరియు డ్రైవర్లతో మండపేట రూరల్ సిఐ పి. దొర రాజు మరియు మండపేట రూరల్ పి.ఎస్ ఎస్ ఐ పి. బుజ్జిబాబు ట్రాఫిక్ నిభందనలు మరియు ట్రాఫిక్ సమస్యల గురించి సమావేశం ఏర్పాటు చేసినారు. రహదారి భద్రత పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కి అంతరాయం కలిగించకూడదని పేర్కొన్నారు.అందుకుగాను అందరూ సహకరించాలని తెలిపారు.ఈ నేపథ్యంలో లారీడ్రైవర్ లు మాట్లాడుతూ పార్కింగ్ ప్లేసులు వద్ద పడే ఇబ్బందులు, సమస్యలు గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా సీ.ఐ, యస్.ఐ లు స్పందించి ఆయా ప్లేస్ లు చూసి రోడ్డుకి ఒకవైపు మాత్రమే లారీలు పార్క్ చేసుకోవాలి అని సూచించారు . లారీ డ్రైవర్ లు యధా విధిగా యూనిఫాం ధరించాలని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదని, సంబధిత రికార్డ్స్ లేకుంటే చర్యలు తప్పవు అని హెచ్చరించారు.ఈ సమావేశంలో లారీ యూనియన్ నాయకులు, ఓనర్సు,లారీ డ్రైవరు లు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైన్‌లో చెత్త వేస్తే చర్యలు

## కమీషనర్ టివి రంగారావు



మండపేట( రాయల్ జర్నలిజం) మండపేట పట్టణ పరిధిలో డ్రైన్ ల్లో చెత్త చెదరాలు వేస్తే చర్యలు తప్పవని మండపేట పురపాలక సంఘం కమిషనర్ టివి రంగారావు హెచ్చరించారు.మండపేట పురపాలక సంఘ కమీషనరు టి.వి.రంగారావు సోమవారం ఉదయం వార్డులలో శానిటేషన్ పర్యవేక్షణలో భాగంగా గాంధీనగర్, చిన్న మసీదు బీరువాల వీధిలో పర్యటించారు. ఈ పర్యవేక్షణ సమయంలో గాంధీనగర్ చిన్న మసీదు దగ్గరలో గల కిరణా షాపు ఇంటి ముందర డ్రైనేజీలో చెత్తను వేయడం గమనించి ఆ కిరణా షాపు యజమానికి రూ.300/-లు జరిమానా విధించారు. బీరువాల వీధిలో గల పాత పెంకుటిల్లు స్థల యజమాని ఆ ఇంటిని కూల్చి వేసిన వేస్ట్ తో డ్రైనేజీ పూడ్చివేసినందున ఆ డ్రైనేజీ బ్లాక్ అయి మురుగునీరు పారకుండా నిలిచిపోవడం గమనించిన కమీషనరు వ ఆ స్థల యజమాని కి రూ.700/-లు ఫైన్ వేశారు. కమీషనర్ టి.వి. రంగారావు మాట్లాడుతూ పట్టణ పరిధిలో ఇకపై డ్రైనేజీ లో ఎటువంటి చెత్త వేస్ట్ పడవేసి డ్రైనేజీ బ్లాక్ చేస్తే మరింత ఎక్కువ పెనాలిటిలు విధిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో సానిటరీ ఇన్ ఛార్జ్ ముత్యాల సత్తిరాజు, సానిటరీ సెక్రటరీ లు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# 24న మండపేట మునిసిపల్ ప్రత్యేక సమావేశం



మండపేట( రాయల్ జర్నలిజం) మండపేట మునిసిపల్ ప్రత్యేక సమావేశం ఈ నెల 24 శుక్రవారం నిర్వహిస్తున్నట్లు మండపేట పురపాలక సంఘ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గారాణి పేర్కొన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలు వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు మండపేట పురపాలక సంఘం కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ఈ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ప్రత్యేక సమావేశం లో మునిసిపల్ బడ్జెట్ కేటాయింపులు, ట్రాన్సఫర్ ఆఫ్ ఫండ్స్ రూల్స్ ప్రకారం సాధారణ, వివిధ గ్రాంట్ ల ప్రతిపాదనలు చేస్తామన్నారు. 2024-25 సవరించిన బడ్జెట్,2025-26 ఆదాయ వ్యయం అంచనాలు,ముసాయిదా బడ్జెట్ ప్రవేశ పెడతామని పేర్కొన్నారు.

# ప్రధానమంత్రి ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాంకు ఆన్లైన్ పోర్టల్ విధానం ద్వారా ధరఖాస్తుల ఆహ్వానం

## యువతలో నైపుణ్యాభివృద్ధికి.. పీఎం ఇంటర్న్‌షిప్ పథకం




రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 20: ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్‌షిప్ స్కీమ్ ప్రారంభమైందని జిల్లా నైపుణ్యాభివృది అధికారి పి.ప్రణయ్ తెలియజేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్యపరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్‌షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్‌షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి.విద్యార్హతలు ఇంటర్న్‌షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. %x0x% నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బి.ఎ, బి.ఎస్.సి, బి.కాం, బి.సి.ఎ, బి.బి.ఎ, బి.ఫార్మా వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. ఉచిత ఇన్సూరెన్స్ సౌకర్యంభారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన మరియు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతి ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్ లో నమోదు చేసుకోవాలి అని కోరారు . https://pminternship.mca.gov.in/ వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్‌షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్‌షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. వయస్సు: 21-24: ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ది పొందేందుకు అర్హులు అని, కావున బాపట్ల జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని పి.ప్రణయ్ తెలియజేశారు. మరిన్ని వివరాల కొరకు , 8978886348, 9866537945, 9966919485 నంబర్లను సంప్రదించగలరు.

# రెడ్ క్రాస్ సంస్థ ప్రజలకు అనేక సేవలందించడం ఆనందదాయకం: జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 20: జిల్లాలో రెడ్ క్రాస్ సంస్థ సేవలు ఆపదలో ఉన్న ప్రజలకు మరింత చేరువ చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని రెడ్ క్రాస్ చారిత్రిక స్థూపాన్ని జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాన్లు, విపత్తులు సంభవించి నప్పుడు సహాయ కార్యక్రమాలు అందించడానికి రెడ్ క్రాస్ బృందం సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. ఇప్పటికే రెడ్ క్రాస్ సంస్థ అనేక సేవా కార్యక్రమాలు చేసి రోజు ప్రజలను ఆదుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు. రెడ్ క్రాస్ భవనం క్రింద జనరిక్ మెడికల్ షాపును ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన బ్లడ్ బ్యాంక్ సెంటర్ ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సంస్థ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహశీల్దార్ సలీమా, రెడ్ క్రాస్ చైర్మన్ బట్టు, కార్యదర్శి శర్మ తదితరులు పాల్గొన్నారు.



# క్లినికల్ ఫార్మాసిస్ట్‌గా ఎదగటానికి ఫార్మ్సా-డి కోర్స్ దోహద పడుతుంది



రాయల్ జర్నలిజం(బాపట్ల) జనవరి 20: ఫార్మా-డి మరియు బి.ఫార్మసీ మొదటి సంవత్సరం విద్యార్థినీ-విద్యార్థులకు బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో సోమవారము జ్యోతి ప్రజ్వలన చేసి స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం సభనిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ ప్రముఖ ఆర్థోపెటిక్ సర్జన్ %ఊ% ఫౌండర్ చైర్మన్ వై.లక్ష్మణస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా-డి మరియు బి ఫార్మసీ కోర్సెస్ ఉన్నతమైనవని, ముఖ్యంగా ఫార్మా-డి కోర్స్ క్లినికల్ ఫార్మాసిస్ట్ గా ఎదగటానికి ఎంతగానో దోహద పడుతుందని, పేషెంట్ సెంట్రిక్ గా ఆరోగ్య సేవలు అందించడంలో ఫార్మా-డి విద్యార్థులు విశేషంగా పనికొస్తారని వివరించారు. క్లినికల్ రీసెర్చ్ గా హాస్పటల్ ఫార్మసిస్ట్ గా, కమ్యూనిటీ ఫార్మసిస్ట్ గా వివిధ రకాలుగా వారు తమ సేవలందించవచ్చునని పేర్కొన్నారు. అంతే కాకుండా ఫార్మా కౌజు లాన్స్ డ్రగ్ సేఫ్టీ %ఊ% రెగ్యులేషన్ ఎఫైర్స్, చినికల్ డేటా మేనేజ్మెంట్ విభాగాల్లో కూడా విద్యార్థులు తమ ప్రతిభ చాటొచ్చని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి.ఈ.గోపాల కృష్ణమూర్తి, డాక్టర్ జి. నాగార్జున, డాక్టర్ ఎం రంగనాథరెడ్డి, డాక్టర్ టి. గోవర్ధన్ రెడ్డి, ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు, సెక్రటరీ మానం నాగేశ్వరరావు, జాయింట్ సెక్రెటరీ డి.వెంకయ్య చౌదరి, ట్రెజరర్ కోట వీరబ్రహ్మం, వైస్ ప్రెసిడెంట్ వెంకట్రావు, చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.




# సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించేది పీఠాధిపతులే

అనపర్తిరాయల్ జర్నలిజం మనలో ఉన్న అజ్ఞానాన్ని తొలగించి, సమాజాన్ని సన్మార్గం వైపు నడిపించేది పీఠాధిపతులేనని హైకోర్టు రిటైర్డ్ జడ్జి యు. దుర్గాప్రసాదరావు పేర్కొన్నారు. రాయవరం మండలం వెదురుపాక విజయదుర్గా పీఠాధిపతి వాడ్రేవు వెంకటసుబ్రహ్మణ్యం (గాడ్) 89వ జన్మదిన వేడుకలు ఆదివారం పీఠంలో ఘనంగా నిర్వహించారు. సాహితీవేత్త డాక్టర్ యర్రాప్రగడ రామకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలోరిటైర్డ్ జడ్జి దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ గాడ్ ఇచ్చే సందేశాన్ని మన జీవితాలకు అన్వయించుకుని మంచి మార్గంలో నడవాలన్నారు. పీఠాలు ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నాయన్నారు. మనిషిలోని మానవత్వాన్ని మేల్కొలిపి, సన్మార్గంలో నడిపే విధంగా పీఠాధిపతులు, ఆధ్యాత్మికవేత్తలు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. సమావేశంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి తుమ్మిడి రామ్‌కుమార్, సాహితీవేత్త ఆకెళ్ల విభీషణశర్మ, రిటైర్డ్ ప్రసార భారతి డిప్యూటీ డైరెక్టరు ఆర్.అనంతపద్మనాభరావు, శ్రీరంగం దేవస్థానం సంస్థానాచార్యులు పరాశుర లక్ష్మీనరసింహభట్ట, సాహితీవేత్త చిలకపాటి విజయరాఘవాచార్యులు, మేడసాని మోహన్, సాగరఘోష కవి, సహస్రావధాని డాక్టర్ గరికపాటి నరసింహారావు, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు విజయదుర్గాపీఠం ఆధ్యాత్మికతకు కేంద్రబిందువుగా భాసిల్లుతుందన్నారు. పీఠంలో బాంధవ్య విలువలు, ఆత్మీయత, అనురాగం, ఆప్యాయతలు లభిస్తాయన్నారు. అనంతరం వారు గాడ్ ఆశీస్సులు పొందారు. పిఠాపురం నుంచి వచ్చిన కవి కోట శ్రీను రచించిన 'గాడ్ వైభవం' పుస్తకాన్ని సాహితీవేత్తలు ఆవిష్కరించారు. గాడ్ చిత్రపటంతో ఉన్న పోస్టల్ స్టాంప్‌ను అతిథులు ఆవిష్కరించారు. పీఠం అడ్మినిస్టేటర్ వీవీ బాపిరాజులు సభానిర్వహణ చేశారు. ధర్మ, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి..ప్రతి ఒక్కరూ ధర్మ, ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని, మంచి ఆలోచనలు చేసే వారికి దైవం తోడుగా ఉంటుందని పీఠాధిపతి గాడ్ అన్నారు. భక్తులనుద్దేశించి ఆయన ఆధ్యాత్మిక ప్రసంగం చేస్తూ మంచి పనులు చేసేవారికి అమ్మదయ ఎన్నడూ ఉంటుందన్నారు. లోక కళ్యాణం కోసం నిత్యం పీఠంలో అనేక హోమాలు, పూజలు నిర్వహిస్తున్నట్లు గాడ్ తెలిపారు. కార్యక్రమంలో ఆధ్యాత్మికవేత్త కోట సునీల్‌కుమార్, విజయదుర్గా సేవా సమితి ప్రతినిధులు గాదె భాస్కరనారాయణ, సత్యవెంకటకామేశ్వరి, బి.రమ, పి.సత్యకనకదుర్గ, వాడ్రేవు వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలి



ఏలూరు, రాయల్ జర్నలిజంజనవిరి 20,:ఏలూరు నియోజ కవర్గంలో పెరుగుతున్న జనాభా అవసరాలను దృష్టిలో ఉంచుకుని నూతన రైతుబజార్ నిర్మాణానికి ఆలోచన చేస్తున్నట్లు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. ఏలూరు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారమార్గాలు చూపుతూ, అభివృద్ధికి పటిష్ట బాటలు వేస్తూ వస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి. ఇదేక్రమంలో ఇటీవల ఏలూరు ట్రాఫిక్ సిఐ ఎస్. లక్ష్మణరావుతో సమావేశమైన ఆయన,, ఏలూరు పత్తేబాద రైతుబజార్ వద్ద నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించాలని సూచించారు. అక్కడితో వదిలేయకుండా సమస్య మూలాల్ని తెలుసుకుని, అటు వ్యాపారులు, ఇటు కొనుగోలుదారులు ఎవరూ ఇబ్బందిపడకుండా ఉండడంతో పాటూ, సత్వర పరిష్కార చర్యలు చేపట్టేందుకు ఆయన స్వయంగా రంగంలోకి దిగారు. సోమవారం ఏలూరు పత్తేబాదలోని శ్రీ పొట్టి శ్రీరాములు రైతుబజార్‌ను ఎమ్మెల్యే బడేటి చంటి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మార్కెట్ లోపల వ్యాపారాలకు కేటాయించిన స్థలాలకు మించి కొనుగోలుదారులు నడిచే మార్గంలో సైతం వ్యాపారాలు సాగిస్తూ ఉండడంతో వారికి పలు సూచనలు చేశారు. నిర్దేశిత ప్రాంతాల్లోనే వ్యాపారు లు తమ వ్యాపారాలను సాగించాలని సూచించారు. మార్కెట్‌లోని ప్రతిషా పుకు వెళ్లిన ఎమ్మెల్యే,, వారిని మరింత అప్రమత్తం చేశారు. కొనుగోలు దారులు ఇబ్బంది పడకుండా వ్యాపారులు తమ వ్యాపారాలు సాగించాలని సూచించారు. అలాగే మార్కెట్‌లో నిరుపయోగంగా, ఖాళీగా ఉన్న షెడ్లులను పరిశీలించిన ఆయన,, అక్కడ కూడా వ్యాపారులకు షాపులు కేటాయించాలని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం స్థానిక శ్రీరామ్ నగర్ ప్రాంతంలో నూతన రైతుబజార్ ఏర్పాటుకు అనువైన పరిస్థితులను అంచనా వేయడంతో పాటూ, స్థలాన్ని కూడా పరిశీలించారు. అక్కడి ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలను కూడా స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ పత్తేబాద రైతుబజార్ వద్ద పార్కింగ్ నిర్వహణ సరిగా లేకపోవడంతో పాటూ, ఆ ప్రాంతంలో బయటకూడా అమ్మకాలు అధికమవ్వడంతో అటుగా రాకపోకలు సాగించే వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అలాగే మార్కెట్ లోపల కూడా అమ్మకాలు సాగించేందుకు ఇచ్చిన స్థలంలోనే కాకుండా కొనుగోలుదారులు నడిచే దారిలో సైతం కూరగాయల్ని అమ్మకానికి ఉంచడం వలన కొనుగోలు దారులు నడిచేటప్పుడు ఇబ్బందిపడు తున్నారన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, స్వయంగా పరిస్థితుల్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిష్కా రమార్గాల్ని అధికారులను సూచిస్తూ, తక్షణ ఆదేశాలు జారీచేశామన్నారు. భవిష్యత్తులో ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మరో రైతుబజార్ నిర్మాణానికి కూడా ఆలోచన చేస్తున్నామని ఎమ్మెల్యే చంటి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే వెంట జిల్లా వ్యవసాయ, వాణిజ్య, మార్కెటింగ్ అధికా రి వి. మహేంద్రనాథ్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, టిడిపి నాయ కులు బెల్లపుకొండ కిషోర్, గూడవల్లి శ్రీనివాస్, నాయుడు సోము, బొద్దాని శ్రీనివాస్, రాజబాబు,రైతుబజార్ ఎస్టేట్ ఆఫీసర్ ఎం. సుధాకర్ పాల్గొన్నారు...

# పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలి

## ఏపీ స్టేట్ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్ నేతల డిమాండ్



ఏలూరు సిటి, రాయల్ జర్నలిజంప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏపీ స్టేట్ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం ఉదయం ఏపీ స్టేట్ అగ్రికల్చరల్ కోపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉద్యోగులు ఈ ధర్నాలో పాల్గొన్నారు. సొసైటీ ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, గ్రాట్యూటీ చెల్లించాలని, పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచాలని, సొసైటీల ప్రైవేటీకరణ ఆలోచన విరమించుకోవాలని, సిబ్బందిని కుదించే ఆలోచన మానుకోవాలని పెద్దపెట్టున నినదించారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు టి గంగరాజు, జిల్లా అధ్యక్షులు కెవివి సత్యనారాయణలు మాట్లాడుతూ 2019లో జారీ చేసిన జీవో నెంబర్ 36 ను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిసిసిబి, ఆప్కాబ్ తమ వంతు నిధులు సమకూర్చడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎసిఎస్ లకు డివిడెంట్లు ఇవ్వకుండా, సిబ్బంది వేతనాల ఖర్చులలో తమ వాటాలు భరించకుండా డిసిసిబి, ఆప్కాబ్ లు కాలక్షేపం చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు. ఉద్యోగులందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశారు. 2019 మరియు 2024 వేతన సవరణ వెంటనే చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2019 తర్వాత చేరిన వారిని తొలగించరాదని విజ్ఞప్తి చేశారు. గతంలో వైసిపి ప్రభుత్వం చేసిన సవరణలను టిడిపి అధికారంలోకి వచ్చినా వాటిని రద్దు చేయకుండా ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని విమర్శించారు. సహకార సంఘాలను మొత్తం వ్యవస్థను ప్రైవేట్ పరం చేసేందుకు మోడీ ప్రభుత్వం దేశ వ్యాప్తంగా ప్రయత్నిస్తోందని ఆ విధానాలనే రాష్ట్రంలో అధికారంలో ఉన్నవారు కూడా అమలు చేస్తూ సహకార సంఘాలకు ఎసరుపెట్టే ఆలోచన చేస్తున్నారని విమర్శించారు. ఉద్యోగులందరికీ చట్టప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలని కోరారు. పదవీ విరమణ వయస్సు అన్ని ప్రభుత్వ విభాగాల్లో 62 సంవత్సరాలకు పెంచినా, సొసైటీ ఉద్యోగులకు మాత్రం వయస్సు పెంచకుండా సవతి తల్లి ప్రేమ కనబరుస్తున్నారని దుయ్యబట్టారు. సంఘాల్లో సిబ్బందిని కుదించే ఆలోచనలను ప్రభుత్వాలు మానుకోవాలని హితవు పలికారు. సహకార సంఘాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నాలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.రాజు, సిహెచ్ సుందరయ్య, కె. విజయలక్ష్మి, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాస్ లు ప్రసంగించారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుబ్బారావు, వీరయ్య, రాధాకృష్ణ, సర్వేశ్వరరావు, వలీ, అమర్నాథ్, సహకార సంఘాల కార్యద ర్శులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ ఎస్టీ బీసీ సాగుదారులకు సాగుపట్టాలు మంజూరు చేయాలి

## దళితసేన అధ్యక్షులు రవిప్రకాష్ డిమాండ్



ఏలూరు సిటి,రాయల్ జర్నలిజం రాష్ట్రంలో పూర్వం నుండి నేటి వరకు సాగు చేస్తూ జీవనాధారంగా జీవి స్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాలకు చెందిన వారకి సాగు పట్టాలు మం జూరు చేయాలని దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువ రపు రవిప్రకాష్ డిమాండ్ చేశారు.జిల్లాలోని లింగపాలెం మండలం ధర్మాజీగూ డెంలో దళిత సేన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికా కొల్లు స్టాలిన్, జిల్లా జనరల్ సెక్రటరీ పింగులు ఈదియాల అధ్యక్షతన దళిత సేన నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ బండి దారి పోరంబోకు భూములు, గయ్యాలి భూములు ,గుట్ట పోరంబోకు భూములు, అటవీ భూములను సాగు చేసుకునే సాగుదారులకు గ్రామసభ రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరైతే సాగు చేసుకుంటున్నారు వారిని గుర్తించి వెంటనే ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఈవిష యాలపై దృష్టి సారించి తక్షణమే సాగుదారులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్, లింగపాలెం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లక్క పాము దాసు, లింగపాలెం మండల కార్యదర్శి సికాకొల్లు మోహన్ రావు దళిత సేన నాయకులు పాల్గొన్నారు.

# సిపి పార్టీ బాధ్యతల నుండి బోసు తొలగింపు

సీతానగరం రాయల్ జర్నలిజం సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ తాత్కాలిక కార్యదర్శిగా భరత్ నియామకాన్ని ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ వినోద్.గత సంవత్సర కాలంగా అనుసరించిన నిర్మాణ వ్యతిరేక వ్యక్తిగత పని విధానంతో పార్టీకి తీవ్ర నష్ట దాయకమైన పరిస్థితులు కల్పించిన నేపథ్యంలో సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న బోసు పై విచారణ జరిపి, పార్టీ బాధ్యతల నుండి తొలగించడం జరిగిందని పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ అలాగే కేంద్ర కమిటీ సభ్యులు వినోద్ పత్రిక ప్రకటనలో వెల్లడించారు. సోమవారం రోజున వినోద్ పంపిన పత్రిక ప్రకటనలో ఇకమీదట సిపిఐ(ఎం.ఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా భరత్ నియామకం జరిగిందని ప్రకటించారు. బోసు పట్ల పార్టీ శ్రేణుల్లో నెలకొన్న తీవ్ర అసంతృప్తిని ద్రుష్టిలో పెట్టుకొని, బోసు పై పార్టీ తాత్కాలిక క్రమశిక్షణ చర్యలు మాత్రమే తీసుకున్నదని, ఇంకా పూర్తి స్థాయిలో చర్చించిన పిదపనే పార్టీ బాధ్యతలు అప్పగించడం జరుగుతుందని పేర్కొన్నారు. అప్పటిదాక ఎలాంటి పార్టీ వ్యతిరేక రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనకూడదని, లేనియెడల పార్టీ తీసుకునే తదుపరి క్రమశిక్షణ చర్యలకు బాధ్యుడు కాగలరని బోసు కు సూచించామని వినోద్ తెలియజేశారు.

# ఇంటి స్థలాల పంపిణీ ముహూర్తం ఫిక్స్

(మొదటి పేజీ తరువాయి)

నిరుపేదలకు ప్రాధాన్యం ఇవ్వాలని డిసైడ్ అయ్యారు. ఆ తర్వాత పేదలకు స్థలాలు మంజూరు చేయనున్నారు. ఉగాది నుంచి ఇళ్ల పట్టాల మంజూరు ప్రారంభించి నిరంతరం కొనసాగించేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్దం చేస్తోంది. అయితే, లబ్దిదారుల అర్హతల పైన కసరత్తు చేస్తున్నారు. గతంలో ఇల్లు లేదా స్థలం పొందిన వారిని తిరిగి పరిగణలోకి తీసుకోవద్దని సూత్రప్రాయంగా నిర్ణయించారు.

**మార్గదర్శకాలు :** ఇక, లబ్దిదారుడు ఏపీలో ఆధార్ కార్డుతో పాటుగా ఇక్కడే నివాసితుడై ఉండాల్సి ఉంటుంది. అదే సమయంలో గతంలో ఇళ్ల నిర్మాణం కోసం ఇచ్చిన లే అవుట్లను రద్దు చేసి కొత్తగా లే అవుట్లు ప్రభుత్వం ఖరారు చేయాలని నిర్ణయం తీసుకుంది. పాత లే అవుట్లలో ఇల్లు కట్టుకోని వారి నుంచి స్థలం తీసుకొని తిరిగి వేరే ప్రాంతంలో కేటాయించే అవకాశం పరిశీలనలో ఉంది. ఈ పట్టాలు అందుకున్న వారికి సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ విద్యుత్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించనున్నారు. వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఈ పట్టాల పంపిణీలు.. మార్గ దర్శకాలకు తుది ఆమోదం పైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

# ఆలయాన్ని సంప్రోక్షణ చేయాలి: జక్కంపూడి విజయలక్ష్మి



సీతానగరం సుదీర్ఘ చరిత్ర గల కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో జరిగిన అపచారంపై ప్రభుత్వం,అధికారులు తక్షణం స్పందించి నిందితులను శిక్షించాలని వైయస్సార్ కాంగ్రెస్ సీజీసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి డిమాండ్ చేసారు. మద్యం బాటిల్స్,మాం సం వంటివి ఆలయ ఆవరణలో ఉన్నాయని అందరూ చెబుతున్నా రని,విపరీతంగా సోషల్ మీడియాలో కూడా వైరల్ అయ్యాయని ఆమె పేర్కొన్నారు.అయినా సరే,కనీస స్పందన లేకపోవడం శోచనీయమ న్నారు.సోమ వారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో పార్టీ నాయకులతో కలిసి స్వామి వారి పాదాలకు పసుపు నీళ్లతో ఆమె అభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ భక్తుల మనోభావాలు దెబ్బతీసేవిధంగా ఎవరు ప్రవర్తించినా ఉపేక్షించకూడదని అన్నారు. ఇటువంటి తప్పులు భవిష్యత్తులో జరగకూడ దని పసుపు నీళ్లతో పూజ చేశామని,అయితే అన్నవరం దేవస్థానం పండితుల సూచనను తీసుకుని తక్షణమే సంప్రోక్షణ చేయించాలని విజయలక్ష్మి డిమాండ్ చేసారు. సనాతన ధర్మం గురించి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చెబుతున్నారని,అయితే అదే పార్టీకి చెందిన ప్రజాప్రతినిధి ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్నప్ప టికీ పూర్తిస్థాయిలో ఇక్కడి అపచారంపై స్పందించకపోవడం బాధాకరమని విజయ లక్ష్మి వాపోయారు.అలాగే హైందవ శంఖారావం పూరించే బిజెపి ముఖ్యంగా ఎంపీ పురందేశ్వరి కూడా స్పందించాలన్నారు. తన కుమారుడు జక్కంపూడి రాజా ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నియోజక వర్గంలో ఆధ్యాత్మిక వాతావరణం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో 117 ఆలయాలకు శ్రీవాణి ట్రస్ట్ నుంచి నిధులు మంజూరు చేయించారని, ఇందులో చాలా దేవాలయాలకు నిధులు కూడా సమకూర్చారని,మరో నాలుగైదు దేవాలయాల కు కామన్ గుడ్ ఫండ్ నుంచి నిధులు తెచ్చారని అందులో కాటవరం శివాలయం,సీతానగరంలో మరో ఆలయం కూడా ఉన్నాయని విజయలక్ష్మి వివరించారు.జక్కంపూడి రాజా కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేసారని, ముఖ్యంగా గిరి ప్రదక్షిణకు రోడ్డు వేయిస్తే నిర్వహణ లేకుండా పోయిందని జక్కంపూడి విజయలక్ష్మి వాపోయారు. అన్నవరం దేవస్థానం సహకారంతో మెట్ల నిర్మాణం కోసం మంజూరు చేయించా రని, అలాగే రంగనాధ స్వామి ఆలయా నికి అనుమతి తెచ్చారని,ఐ దంతస్తుల రాజగోపురం అలాగే పైన ఉన్న ప్రాకార మండపాన్నిపెద్దది చేయడానికి కూడా అనుమతులు తీసుకొచ్చా రని చెప్పారు.అయితే పురావస్తు శాఖ నుంచి అనుమతి వచ్చేలోగా ఎన్నికలు రావడంతో ఆగిందని అన్నారు. గతంలో చినజీయర్ స్వామి కూడా వచ్చారని ఆమె గుర్తుచేశారు.ఆలయంలో సీసీ కెమెరాలు పనిచేయకపోవడం విడ్డూరంగా ఉందని, భక్తుల్లో ఉన్న అనుమానా లను నివృత్తి చేయాలనీ, దోషులు ఎంతటి వారైనా శిక్షించాలని ఆమె డిమాండ్ చేసారు. సమగ్ర విచారణ జరిపించి, ఎక్కడా ఇలాంటి ఘటనలు జరగాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కర్రీ నాగేశ్వరావు నక్క రాంబాబు,గణేశుల పోశయ్య,కొండపల్లి దుర్గారావు,తాడి హరి చంద్ర ప్రసాద్ రెడ్డి, బొరుసు బద్రి,కంటే వినయ్ తేజ,బొండాడ చందు,నీరుకొండ బాబ్జి, పసుపులేటి బుల్లి నాయుడు,కోడూరు సత్తి రెడ్డి,పాపారావు,తోరాటి శ్రీను, భాస్కర్, కూనవరం ఎంపీటీసీ భాస్కర్ కోయిడాల నానాజీ,కటకం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ పరామర్శలు



మండపేటరాయల్ జర్నలిజంమండపేట పట్టణం మండపేట మండలం లో ఇటీవల మరణించిన పలువురి కుటుంబ సభ్యులను రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పరామర్శించారు. ఇటీవల మరణించిన మండపేట పట్టణం 25వ వార్డు లో బంగారు వాసు, 30వ వార్డులో రేలంగి రామారావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండపేట మండలం ఏడిద గ్రామంలో ఈదర సూర్య ప్రకాష్, లంకలపల్లి బుల్లబ్బు ఇప్పనపాడు గ్రామంలో మాశిన వీర్రాఘవమ్మ, వెలగతోడు గ్రామంలో రెడ్డి మంగాయమ్మ, ద్వారపూడి గ్రామంలో మార్రెడ్డి వెంకటేశ్వరమ్మ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శలలో ఎమ్మెల్యే వెంట మండపేట మండల అధ్యక్షులు యరగతపు బాబ్జి, జొన్నపల్లి సూర్యారావు, అల్లక శ్రీను, పిల్లా గణపతి, గుత్తుల సత్తిబాబు, కోనె రమేష్, ఏడిద గ్రామశాఖ అధ్యక్షులు పర్వతిన వీర్రాజు, మేకా జేజిబాబు, గోడితి ఎర్రబ్బు, బలుసు శ్రీను, చోడె పెదకాపు, మాశిన విశ్వనాధం, వల్లూరి వీరవెంకట సత్యనారాయణ (అబ్బు), వెలగతోడు గ్రామశాఖ అధ్యక్షులు బొల్లి తారకరామారావు, ఎం.పి.టి.సి వలిరెడ్డి దుర్గారావు, ద్వారపూడి గ్రామశాఖ అధ్యక్షులు సత్తి సత్యనారాయణ, సలాది బాలసుబ్రహ్మణ్యం, చింతా దొరబాబు, లక్ష్మి వీరభద్రరావు, నాయుడు డాక్టర్, సాలాపు సత్యనారాయణ, కొండ్రెడ్డి శ్రీనివాసు, తీగిరెడ్డి ప్రశాంత్, తదితర్లు పాల్గొన్నారు.

# మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం

## శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి



**పోలాకి,**రాయల్ జర్నలిజం మూగ జీవులైన పశువులకు వైద్యం అవసరం అని గుర్తించి పశు వైద్యశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశు వైద్య శిభిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి అన్నారు.నరసన్నపేట నియోజకవర్గం పోలాకి మండలం మబగాం గ్రామంలో పశు సంవర్ధక ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిభిరానికి నరసన్నపేట శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి ప్రత్యేక అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ముందుగా పశువైద్య శిభిరం ఏర్పాట్లు పరిశీలించి ఆరా తీశారు. అనంతరం శాసనసభ్యులు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా అడుగులు వేస్తుందన్నారు. పాడి పశువుల వలన నిత్యం ఆదాయం ఉంటుందని, రైతు సోదరులు పశువుల వ్యాధులకు కావలసిన వైద్యం అందించే నిమిత్తం ఈ ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసిందని ఈ అవకాశాన్ని రైతు సోదరులు నత్తల నివారణ మందుల పంపిణీ, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు, పశువ్యాధి నిర్ధారణ పరీక్షలు, వ్యాధి నిరోధక టీకాలు, శాస్త్రీయ యాజమాన్యంపై అవగాహనా సదస్సులు నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, చికిత్స తో పాటు వాటికి కావలసిన మందులు కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు ప్రసాద్, పశు సంవర్ధక సహాయకులు, గ్రామ పశు సహాయకులు, గోపాల మిత్రలు, వైద్యులు కూటమినాయకులు, కార్యకర్తలు, పాడి రైతులు పాల్గొన్నారు.

# మూడు రోజులపాటు రథసప్తమి వైభవం

**శ్రీకాకుళం**రాయల్ జర్నలిజం: అరసవిల్లి రథసప్తమి వేడుకలను జిల్లాలో మూడు రోజుల పాటు అంబరాన్ని తాకేలా, జిల్లా పర్యాటకానికి ఊపిరి పోసేలా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అన్నారు. ఫిబ్రవరి 2 నుంచి మూడు రోజులపాటు నిర్వహించనున్న వేడుకలలో భాగంగా జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలసి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జిల్లా అధికారులతో కార్యక్రమాల నిర్వహణపై ఆయన సమీక్ష నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కూడా పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రథసప్తమి ఉత్సవాలను మూడు రోజుల పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలతో వైభవంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించడానికి అన్ని శాఖల అధికారులు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. తొలి రోజు 80 ఫీట్ రోడ్డు వద్ద ఉదయం 7 గంటలకు సామూహిక సూర్య నమస్కారాలతో వేడుకలు ప్రారంభమవుతాయని, అనంతరం మున్సిపల్ ఉన్నత పాఠశాల మైదానంలో వాలీబాల్, కర్రసాము, సంగిడీలు, ఎద్దుల బండ్ల పోటీలు, వెయిట్ లిఫ్టింగ్ వంటి గ్రామీణ క్రీడలు నిర్వహిస్తామని చెప్పారు. డచ్ బిల్డింగ్ వద్ద హెలికాప్టర్ టూరిజం ఏర్పాటు చేసామని, 80 అడుగుల రోడ్డు వద్ద వివిధ రకాల స్టాల్స్, అక్కడే ఫుడ్ స్టాల్స్ కూడా అందుబాటులో ఉంటాయని అన్నారు. అలాగే ఏడు రోడ్ల నుండి అరసవెల్లి ఆలయం వరకు ఘనంగా శోభ యాత్ర నిర్వహిస్తున్నట్టు వెల్లడించారు. 80 అడుగుల రోడ్డు వద్ద సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 9.30 గంటల వరకు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారని, రాత్రి 9.30 గంటలకు అక్కడే అద్భుతమైన లేజర్ షో, రాత్రి 10 గంటలకు డచ్ బిల్డింగ్ వద్ద క్రాకర్స్ షో ఉంటాయని అన్నారు. మూడు రోజుల పాటు అరసవెల్లి ఆలయంలో సూర్య యాగం ఉంటుందని, ఆలయం వద్ద వివిధ దేవాలయాల మోడళ్లు ప్రదర్శించనున్నట్టు చెప్పారు. ఆయా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా పలువురు అధికారులకు బాధ్యతలు అప్పగించామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్ పద్మావతి, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీ సిహెచ్ వివేకానంద, మున్సిపల్ కమిషనర్ ప్రసాదరావు, డిఆర్డిఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా ఫైర్ ఆఫీసర్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి కె.భారతి సౌజన్య, ఐసిడిఎస్ పీడీ బి.శాంతి శ్రీ, జిల్లా పరిషత్ ముఖ్య కార్య నిర్వహణాధికారి ఎల్.ఎన్.వి. శ్రీధర్ రాజా, డి ఎస్ డి ఓ శ్రీధర్, పర్యాటకశాఖ అధికారి ఎన్ నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి

## కమిషనర్ సూర్య తేజ ఐ.ఏ.ఎస్



**నెల్లూరు**రాయల్ జర్నలిజం నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలో తాగునీటి కుళాయి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని, బకాయిలు చెల్లించని వారి కనెక్షన్లను వెంటనే తొలగించాలని వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ సూర్యతేజ ఆదేశించారు. కార్పోరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్, "టిడ్కో", హౌసింగ్ అధికారులు, సచివాలయ కార్యదర్శులు, అధికారులతో సమీక్ష సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పదివేల రూపాయల కన్నా ఎక్కువ బకాయి ఉన్నవారినుంచి బాకీల వసూళ్ల కోసం సచివాలయ అడ్మిన్ కార్యదర్శుల సహకారం తీసుకోవాలన్నారు. బకాయీ చెల్లించని గృహాలకు కనెక్షన్ తొలగించాలని, వ్యాపార సంస్థలు అయితే వాటిని సీజ్ చేయాలని ఆదేశించారు. నీటి యాజమాన్యంపై అవగాహన కోసం కార్యదర్శులను సంగం మండలం మహ్మదాపురంలోని స్టోరేజ్ ట్యాంక్ వద్దకు తీసుకెళ్లి తాగునీటి సరఫరా విధానాన్ని ప్రత్యక్షంగా చూపించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధిదీపాలు, పార్కుల నిర్వహణ, డివైడర్లపై పచ్చదనం తదితర అంశాలపై సచివాలయ పరిధిలోని ప్రాంతాలను క్రమం తప్పకుండా కార్యదర్శులు పర్యవేక్షించాలని సూచించారు. నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే విధంగా తగిన చర్యలు ప్రతి ఒక్క కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. ఖాళీ స్థలాలలో జంగల్ క్లియరెన్స్ చేయడానికి సిబ్బందిని, వాహనాలను ఏర్పాటు చేసుకొని త్వరితగతిన పనులను పూర్తి చేసేలా ప్రణాళికలను రూపొందించుకోవాలని తెలిపారు. రోడ్ల మరమ్మతుల పనులు వేగవంతంగా జరిగేలా పర్యవేక్షిస్తూ పెండింగ్లో ఉన్న ఇతర పనులు కూడా పూర్తయ్యేలా విధులు నిర్వహించాలని సూచించారు. రోడ్లపై ఉన్న గుంతలు, గోతులను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడంతో పాటు అవసరమైన చోట్ల సి. సి. రోడ్డు నిర్మాణాలకు ప్రణాళికలను కూడా సిద్ధం చేయించాలని కమిషనర్ సూచించారు. ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకులు, ప్రజాపార్కులు పరిశుభ్రంగా ఉండేలా అనునిత్యం చర్యలు తీసుకోవాలని, ఆకస్మిక తనిఖీల్లో నిర్లక్ష్యం కనిపిస్తే సంబంధిత కార్యదర్శి పై శాఖాపరమైన చర్యలు తప్పవని కమిషనర్ హెచ్చరించారు. సచివాలయం పరిధిలోని రోడ్లపై ఉన్న స్పీడ్ బ్రేకర్ల నిర్మాణం నిబంధనల మేరకు ఉండేలా సరిచూసుకోవాలని అవసరమైన పెయింటింగ్, మార్కింగ్, విద్యుత్ దీపాలు ఉండేలా తప్పనిసరిగా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పీడ్ బ్రేకర్లు అవసరం లేని చోట వాటిని తొలగించేలా చర్యలు కూడా తీసుకోవాలన్నారు. తాగునీటి పైప్ లైన్, డ్రైన్ కాలువలకు కలవకుండా విడిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ కార్యదర్శులకు సూచించారు. "టిడ్కో" గృహాలలో లబ్ధిదారులందరూ చేరేలా అధికారులు, సచివాలయ కార్యదర్శులు కృషి చేయాలని కమిషనర్ సూచించారు. గృహ సముదాయాల ప్రాంగణంలో సచివాలయాన్ని ఏర్పాటు చేసి స్థానికులు అందరికీ అన్ని రకాల సేవలను అందుబాటులోకి తేనున్నామని పేర్కొన్నారు. గృహ సముదాయాల ప్రాంగణంలో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రము, పోలీస్ అవుట్ పోస్టు ఇతర మౌలిక వసతులను కల్పించి, పెన్షన్ దారుల గృహాలకు నేరుగా లబ్ధిని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పెండింగ్ లో ఉన్న గృహాల నిర్మాణాలలో ఆప్షన్ 3 పూర్తి చేసి వారంలోపు స్టేజ్ కన్వర్షన్ జరిగేలా పనులను వేగవంతం చేయాలని, బేస్మెంట్ పనులు, రూఫ్ లెవెల్ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కమిషనర్ హౌసింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో టిడ్కో ఎస్.ఈ మహేష్, ఈ.ఈలు, డి.ఈ లు, నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ లు శేషగిరిరావు, రహంతు జానీ, శ్రీనివాసులు, వార్డు సచివాలయ అమెనిటీస్ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మంత్రి కొలుసు పార్థసారథి ఆధ్వర్యంలో ఆగిరిపల్లిలో మెగా జాబ్ మేళా

- మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన: యువతకు బంగారు భవిష్యత్తు అందించేందుకు సీఎం కృషి
- ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- జాబ్ మేళాలో 120 మంది వివిధ కొలువులకు ఎంపిక: రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



**ఆగిరిపల్లి,**రాయల్ జర్నలిజం:రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. సోమవారం నూజివీడు నియోజకవర్గ పరిధిలోని యువతి యువకులకు అమరరాజా కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఆగిరిపల్లి సమీపంలోని గోపాలపురం ఎన్ ఆర్ ఐ కళాశాలలో ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర మంత్రి పార్థసారథి ప్రారంభించారు. అనంతరం జాబ్ మేళాలో పాల్గొని ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకుంటున్న అభ్యర్థులను కలిసి వారి సమస్యలను మంత్రి కొలుసు పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, ఐటిఐ, చదివిన సుమారు 300 మంది విద్యార్థులు పాల్గొనగా వారికి అమర్ రాజా సంస్థ ప్రతినిధులు ఇంటర్వ్యూ నిర్వహించి వారిలో సుమారు 120 మందికి ఉద్యోగ నియామక పత్రాలను మంత్రి కొలుసు పార్థసారథితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రపంచస్థాయి సాంకేతికతను రాష్టానికి తీసుకువచ్చి యువతకు బంగారు భవిష్యత్తు అందించే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి విద్యా, ఉద్యోగ, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారన్నారు. విద్యార్థుల వద్దకే వచ్చి ప్రముఖ సంస్థలు, కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించే జాబ్ మేళా ఒక గొప్ప అవకాశమని, దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మీ పై ఎన్నో ఆశలు పెట్టుకొని చదివించిన తల్లిదండ్రులకు, ఎంతో కష్టపడి మీరు చదివిన చదువుకు తగిన జాబ్ లభించినప్పుడే విద్యార్థులకు, తల్లిదండ్రులకు మరింత గౌరవం, తృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. చదువు పూర్తయిన అనంతరం ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ తిరిగే అవసరం లేకుండా కళాశాలల్లోనే జాబ్ మేళాలు నిర్వహించి పలు సంస్థల్లో ఉద్యోగావకాశాలు కల్పించేలా కృషిచేస్తున్నమన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో అనేక మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ వస్తుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలు, అభివృద్ధి పనుల ఫలితంగా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద సంస్థలు ముందు కొస్తున్నాయని తెలిపారు. అంతేకాక ప్రతీ ఇంటి నుండి ఒక పారిశ్రామి కవేత్తను రూపొందించేలా ప్రత్యేక పారిశ్రామిక పాలసీని రూపొందిస్తున్నామన్నారు. పాపులేషన్ సెన్సస్ లాగా 'స్కిల్ సెన్సస్' నిర్వహించి ప్రతీ ఇంటోలో యువత ఏ అంశంలో నైపుణ్యం కలిగి ఉన్నది సెన్సస్ చేపడుతున్నామన్నారు. అంతేకాక ప్రపంచస్థాయి సంస్థలు మన రాష్ట్రంలో పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకుంటున్నామని, వారికి కావలసిన రంగంలో మన యువతకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇచ్చి ఆయా పరిశ్రమలలో ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలలో స్కిల్ హబ్ లు ఏర్పాటుచేసి, యువతను అన్ని రంగాలలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. 2047 స్వర్ణాంధ్ర కార్యాచరణ ప్రణాళికలో నైపుణ్యాభివృద్ధి, యువతకు ఉద్యోగ కల్పన అంశానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని మంత్రి చెప్పారు. ఎన్టీపీసీ సంస్థ 1. 87 లక్షల కోట్ల రూపాయలతో సంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి యూనిట్ స్థాపించనున్నదని, దీని ద్వారా 1. 06 లక్షల మంది యువత ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు. విద్యా శాఖామంత్రి నారా లోకేష్ ఇటీవల విదేశీ పర్యటనలో గూగుల్ సంస్థ తో సంప్రతించి గూగుల్ సంస్థ తన యూనిట్ ను రాష్ట్రంలో నెలకొల్పేలా చర్యలు తీసుకున్నారన్నారు. అదేవిధంగా వేల కోట్ల రూపాయలతో మన రాష్ట్రంలో తన యూనిట్ ను నెలకొల్పేందుకు వచ్చిన మిట్టల్ స్టీల్ సంస్థ గత ప్రభుత్వ హయాం లో పరిస్థితులు అనుకూలించని కారణంగా ఒరిస్సా లో నెలకొల్పేందుకు ఆలోచిస్తుండగా, ముఖ్యమంత్రి చొరవతో తిరిగి మన రాష్ట్రంలో నెలకొల్పేందుకు అగ్రిమెంట్ కుదుర్చుకుందన్నారు. రిలయన్స్ సంస్థ 65 వేల కోట్ల రూపాయలతో 500 కంప్రెస్డ్ బయో గ్యాస్ యూనిట్లు నెలకొల్పేలా రాష్ట్ర మంత్రి నారా లోకేష్ చొరవ తీసుకున్నారన్నారు. ఈ విధంగా ప్రపంచ స్థాయి దిగ్గజ సంస్థలు, అదే స్థాయి టెక్నాలజీ తో తమ యూనిట్లను మన రాష్ట్రంలో నెలకొల్పి మన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కళాశాల చైర్మన్ ఆర్. వెంకట్రావు, అమర్ రాజా కంపెనీల ప్రతినిధులు, , కళాశాల సిబ్బంది, రాజేంద్ర, సాంబశివరావు, రోశయ్య, తెలుగుదేశం నాయకులు, ఎన్. వేణు, రఘు, అది, గణేష్, మాధవరావు, మహేంద్ర వర్మ, అధ్యాపకులు విద్యార్థులు, తెలుగుదేశం నాయకులు తదితరులు ఇతర పాల్గొన్నారు.




# పశు వైద్య ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి: జాయింట్ డైరెక్టర్ రాజగోపాలరావు

శ్రీకాకుళం,రాయల్ జర్నలిజం:పకడ్బందీగా పశుసంవర్ధక శాఖ వైద్య శిబిరాలు ఏర్పాటు, పశు వైద్య ఆరోగ్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ డైరెక్టర్ రాజగోపాలరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 20 నుండి 31 వరకు పదిరోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా పశు వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి అనారోగ్యకారణాలవల్ల ఉన్న పశువులకు వైద్యం ఉచితంగా అందిస్తామని శ్రీకాకుళం జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కంచరాన రాజగోపాలరావు చెప్పారు. పశువుల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టామని అన్నారు. మూగజీవులైన పశువులకు మెరుగైన వైద్యం అవసరం అని గుర్తించి పశువైద్యాశాలలు లేని గ్రామాల్లో ప్రత్యేక పశువైద్య శిభిరాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలో గ్రామాల్లో వ్యాధి నివారణ టీకాలు పడని పశువులకు జబ్బవాపు.. గొంతువాపు .. ముద్ద చర్మవ్యాధి ..గాలికుంటి వ్యాధి టీకాలు అన్ని పశు వైద్య కార్యాలయాల్లో అందుబాటులో ఉన్నాయి అని అన్నారు. శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో పశు వైద్య శిబిరాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయని చెప్పారు. పాడి రైతులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.



# బస్టాండ్‌లో అనుమానాస్పదంగా సంచరిస్తున్న యువకుడు.. పోలీసులు వెళ్లి తనిఖీ చేయగా

హైదరాబాద్: పైకి కనిపించేదేమో ఐస్‌క్రీమ్ బిజినెస్.. కానీ, దాని వెనక సాగేది మాత్రం గంజాయి దందా. అవును, చల్లచల్లని ఐస్‌క్రీమ్ మాటున.. మత్తెక్కించే గంజాయి బిజినెస్ చేస్తున్నాడు ఓ యువకుడు. విశాఖ గాజువాకకు చెందిన రాజు.. ఐస్‌క్రీమ్ బిజినెస్ చేస్తూ గంజాయి పెడ్లర్ అవతారం ఎత్తాడు. ఎవరికీ అనుమానం రాకుండా ఆర్డర్ల మీద గంజాయి సప్లై చేస్తూ.. ఈజీ మనీకి అలవాటుపడ్డాడు. అయితే, హైదరాబాద్ పోలీసుల కళ్ల నుంచి తప్పించుకోలేకపోయాడు. ఒడిశా నుంచి మహారాష్ట్ర చంద్రాపూర్‌కు గంజాయి సప్లై చేస్తుండగా చాదర్‌ఘాట్‌లో పోలీసులకు అడ్డంగా దొరికిపోయాడు రాజు. బస్సు కోసం వేచిచూస్తున్న అతడిని అరెస్ట్ చేసి 62 కేజీల గంజాయిని సీజ్‌చేశారు.అయితే, గంజాయి సప్లై చేస్తూ రాజు పట్టుబడటం ఇది మొదటిసారి కాదంటున్నారు పోలీసులు. గతంలో కూడా ఎన్నోసార్లు పట్టుబడి.. జైలుకెళ్లొచ్చినా రాజులో మాత్రం రాలేదంటున్నారు. గంజాయి పెడ్లర్ రాజుపై ఏపీ, తెలంగాణలోనూ కేసులు ఉన్నట్టు చెప్పారు.హైదరాబాద్ మాదాపూర్‌లో మరో గాంజా ముఠా పట్టుబడింది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే లక్ష్యంగా గంజాయి, హాష్ ఆయిల్ విక్రయిస్తున్న ఇద్దరిని అరెస్ట్ చేశారు శంషాబాద్ ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు. వాళ్ల నుంచి 830 గ్రాముల గంజాయి, 14 గ్రాముల హాష్ ఆయిల్ స్వాధీనం చేసుకున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్నే లక్ష్యంగా చేసుకొని ఈ ముఠా గాంజా విక్రయాలు సాగిస్తున్నట్టు గుర్తించారు పోలీసులు. స్టూడెంట్స్‌కి కూడా గంజాయిని అలవాటుచేసి విక్రయిస్తున్నట్టు విచారణలో తేలింది.

## తిరుమల శ్రీవారి భక్తులకు అలర్ట్.. ఈ విషయం తెలుసా, దర్శనాలపై టీటీడీ కీలక ప్రకటన



అమరావతి :టీటీడీ ఈవో శ్యామలరావు తిరుపతి స్విమ్స్, విష్ణు నివాసంలో ఆకస్మికంగా తనిఖీలు చేశారు. విష్ణు నివాసంలో భక్తులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు.. అలాగే నేటి నుంచి తిరుమలలోని క్యూ లైన్లలోకి భక్తుల్ని నేరుగా స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని గుర్తు చేశారు. ఈ మేరకు భక్తులకు ఈ సమాచారాన్ని తెలియజేయాలని ఆదేశించారు ఈవో. ఈ మేరక మైకుల ద్వారా ప్రకటన చేయాలి అన్నారు.టీటీడీ ఈవో జే శ్యామలరావు రోగులకు వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్, టీటీడీ భక్తుల వసతి గృహం విష్ణు నివాసంలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదివారం వేకువ జామున నిర్వహించిన తనిఖీల్లో టీటీడీ ఈవో వెంట టీటీడీ అధికారులు, స్విమ్స్ అధికారులు ఉన్నారు. తిరుపతిలోని శ్రీవారి భక్తుల వసతి సముదాయమైన విష్ణు నివాసంలో భక్తులకు అందుతున్న వసతి సదుపాయం, తదితర సౌకర్యాలను టీటీడీ ఈవో, జేఈవో పరిశీలించారు. విష్ణు నివాసంలో గదుల కొరత కారణంగా హాలు, సెల్లార్ లో ఉన్న భక్తులతో ఈవో మాట్లాడారు. సుదూర ప్రాంతాల నుంచి శ్రీవారి దర్శనం కోసం వచ్చామని, సర్వదర్శనం టోకెన్లు పూర్తి అయిన నేపథ్యంలో తిరుమలలోని క్యూలైన్ల ద్వారా వెళ్లి దర్శనం చేసుకునేందుకు వెళు తున్నామన్నారు.సోమవారం తిరుమలలోని క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారిని దర్శించుకునే అవకాశం ఉన్న సమాచారం ఉందా అని ఈవో భక్తులను అడుగగా.. విష్ణు నివాసంలో శ్రీవారి దర్శనానికి సంబంధించిన సమాచారంపై నిరంతరం ప్రకటనలు ఇస్తున్నారని తెలిపారు. సోమవారం రోజున తిరుమల క్యూలైన్లలోకి నేరుగా వెళ్లి శ్రీవారి దర్శనం చేసుకోవచ్చనే సమాచారాన్ని భక్తులకు నిరంతరం చేరవేసేలా మైకులు ద్వారా ప్రకటనలు ఇవ్వాలని ఈవో అధికారులను ఆదేశించారు. టీటీడీ ఈవో చేపట్టిన తనిఖీల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.అలాగే స్విమ్స్ ఆసుపత్రిలో టీటీడీ ఈవో, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం తనిఖీలు చేపట్టారు. రాత్రి సమయాల్లో వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. స్విమ్స్‌లోని వార్డుల్లో ఆయా షిఫ్ట్ లలో విధుల్లో ఉన్న వైద్యులు, సిబ్బంది వివరాలను సూచిక బోర్డుల్లో తప్పనిసరిగా పొందుపరచాలని ఈవో అధికారులను ఆదేశించారు. ఆసుపత్రి లోపల, బయట పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చికిత్స పొందుతున్న రోగులకు అందుతున్న వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, భోజన సౌకర్యాలపై ఈవో రోగులను అడుగగా వారు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం స్విమ్స్ లోని అత్యవసర సేవల విభాగం, నెఫ్రాలజీ వార్డు, ఐసియూ, సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ, కార్డియాలజీ, ఆర్ఐసీయూ తదితర వార్డులను పరిశీలించారు.

అయోధ్యలో శ్రీవారికి స్నపవన తిరుమంజనం

అయోధ్యలో శ్రీ శ్రీనివాసునికి స్నపన తిరుమంజనం కార్యక్రమాన్ని టీటీడీ వైభవంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు దంపతులు హాజరయ్యారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ వేణుగోపాల దీక్షితులు ఆధ్వర్యంలో అర్చకుల బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ శ్రీనివాసస్వామివారికి స్నపన తిరుమంజన కార్యక్రమాన్ని సరయూ నది ఒడ్డున కన్నుల పండువగా నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనం వంటి సుగంధ ద్రవ్యాలతో నిర్వహించిన స్నపన తిరుమంజనం కార్యక్రమానికి పెద్ద ఎత్తున ఉత్తరాది భక్తులు హాజరయాయ్యారు. ఈ సందర్భంగా వేద పండితులు పంచ సూక్తాలైన శ్రీ సూక్తం, భూసూక్తం, నీలా సూక్తం, పురుష సూక్తాలను అర్చకులు వల్లించారు. అభిషేకానంతరం తులసి మాలలతో ఉత్సవ మూర్తులను అలంకరించారు. సహస్రధారాపాత్రతో అభిషేక కార్యక్రమాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. అంతకముందు టీటీడీ తరఫున అయోధ్య శ్రీ రాముడికి చైర్మన్ బీఆర్ నాయుడు సతీ సమేతంగా ఆదివారం పట్టువస్త్రాలు సమర్పించారు. అయోధ్య ఆలయం వద్దకు చేరుకున్న టీటీడీ చైర్మన్ కు శ్రీరామ జన్మ భుమి తీర్థ క్షేత్ర ట్రస్టు ప్రధాన కార్యదర్శి శ్రీ చంపత్ రాయ్ బృందం స్వాగతం పలికారు. అనంతరం మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఊరేగింపుగా వెళ్ళి శ్రీరాముడికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అర్చకులు టీటీడీ బృందానికి ఆశీర్వాదం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## యాడుండావ్ బిడ్డా.. పానమంతా నీ మీదనే! ఓసారి కనపడరాదె.. 40 ఏళ్లుగా ఓ తల్లి ఆవేదన



కరీంనగర్ : ఆ తల్లికి తన బిడ్డ దూరమై ఏకంగా నాలుగు దశాబ్దాలు. ఉడుకురక్తం.. ఉకలేసే ఆవేశంతో, విప్లవ భావాలతో 80, 90వ దశకాల్లో కొందరు తెలంగాణ పట్టభద్రులు. వీరంతా మావోయిస్టు ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా మర్రిచెట్టు ఊడల్లా వ్యాపించడంలో కీలకంగా వ్యవహరించారు. అలా అజ్ఞాతంలోకి వెళ్లిన తెలంగాణకు చెందిన పలువురు సీనియర్ మావోయిస్టుల జాడ నేటికీ తెలియరాలేదు. నాడు తెలుగు రాష్ట్రాల్లో మావోయిస్టుల వేట తీవ్రం కావడంతో వారంతా ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఒడిశా దండకారణ్యాల్లోకి వలస వెళ్లారు. నేటికీ అక్కడి నుంచే తమ పోరాటాన్ని నడుపుతున్నారు. కరోనా మావో పార్టీపై తీవ్రంగా దెబ్బకొట్టింది. కొందరు కీలక నేతలు అనారోగ్యంతో అడవిలోనే తనువు చాలిస్తుంటే.. మరికొందరేమో ఎదురుకాల్పుల్లో హతులవుతున్నారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు రాష్ట్ర కార్యదర్శి బడే దామోదర్ మరణించిన సంగతి తెలిసిందే. దీంతో పలువురు కీలక నేతలందరి బంధువులు వారి క్షేమం గురించి తీవ్రంగా ఆందోళన చెందుతున్నా రు. తాము చనిపోయేలోగా వారిని ఒక్కసారైనా కళ్లారా చూసుకోవాలని తాపత్రయ పడుతున్నారు.

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా వారే అధికం**

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ముప్పాల లక్ష్మణ్‌రావు అలియాస్ గణపతి మావోయిస్టు పార్టీకి మాస్టర్‌మైండ్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఆయన వయసు 74 ఏళ్లు. పోతుల కల్పన అలియాస్ సుజాత (65) అనారోగ్యంతో బాధపడుతున్నట్లు సమాచారం. ఆమె మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ రాంజీ భార్య. పెద్దపల్లి జిల్లాకు చెందిన కంకణాల రాజిరెడ్డి, మల్లోజుల వేణుగోపాల్‌రావు, మల్లా రాజిరెడ్డి, పూల్లూరి ప్రసాదరావు, జగిత్యాలకు చెందిన తిప్పిరి తిరుపతి, కడారి సత్యనారాయణరెడ్డి (సిరిసిల్ల) వంటి నేతలు ఛత్తీస్‌గఢ్, ఒడిశా, దండకారణ్యంలో కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. వీరిలో అధిక మంది ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన వారే అధికం. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన గాజర్ల రవి (జయశంకర్ భూపాలపల్లి), మోడెం బాలకృష్ణ (హనుమకొండ), కందగట్ల యాదగిరి (హనుమకొండ), ముప్పిడి సాంబయ్య (హనుమకొండ) పార్టీలో కీలకంగా వ్యవహారిన్తున్నారు.అయితే ఎన్‌కౌంటర్‌లో గాయ పడిన దామోదర్ ఆరోగ్యంగానే ఉన్నారనే ప్రచారం జరుగుతుంటే.. పోలీసులు మాత్రం అతడు చనిపోయినట్లు చెబుతుంది. అయితే సాధారణంగా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మావోయిస్టు కుటుంబాలకు పోలీస్‌శాఖ తరఫున మరణవార్త ప్రకటించి, మృతదేహాన్ని వారి కుటుంబాలకు అప్పగిస్తారు. దామోదర్ మృతి చెందినట్టు ప్రచారం జరుగుతున్నా, దీనిపై పోలీసులు అధికారికంగా ప్రకటించకపోవడం అనుమానాలకు తావిస్తుంది. ఇక కాల్వపల్లిలోని దామోదర్ తల్లి బతుకమ్మ.. కుమారుడి క్షేమసమాచారం కోసం వేయి కళ్లతో ఎదురు చూస్తుంది.

## అద్భుతం.. ప్రపంచంలోనే ఇదే మొట్టమొదటి ప్రాజెక్టు.. ఎక్కడో కాదు మన ఏపీలోనే..



అమరావతి : ప్రపంచంలోనే ఇదే మొట్టమొదటి ప్రాజెక్టు.. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విద్యుత్ కి.. 50 శాతం విద్యుత్ అందించే ప్రాజెక్టు అది. ఇప్పటికే 10 వేల కోట్ల వ్యయం. మరో 14 వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు.. ఇంతకు ఆ ప్రాజెక్టును నిర్మిస్తున్న సంస్థ ఏంటి..? ఏమిటా ప్రాజెక్టు? ఎక్కడ ఉంది? పూర్తి వివరాలను తెలుసుకోండి.. ఉమ్మడి కర్నూలు జిల్లాలోని పాణ్యం మండలం పిన్నాపురం పరిధిలో గ్రీన్ కో సంస్థ చేపట్టిన ఇంటిగ్రేటెడ్ రెన్యువబుల్ ఎనర్జీ ప్రాజెక్ట్ అందరి దృష్టిని ఆకట్టుకుంటోంది.. ఇప్పటికే దీని పనులు 80% పైగా పూర్తయ్యాయి. పలు దేశాల భాగస్వామ్యంతో ఈ భారీ ప్రాజెక్టుకు రూపుదిద్దుకుంటోంది. ఈ ప్రాజెక్టు ఉద్దేశం ఏమిటంటే సౌర, పవన, హైడల్.. విద్యుత్ ఒకే చోట జరుగుతుండటం. మరో విశేషం ఏంటంటే.. విద్యుత్ ఉత్పత్తికి వాడే నీటిని రీసైకిల్ చేయడం. ఎగువ నుంచి నీటిని దిగువకు వదులుతూ విద్యుత్ ఉత్పత్తి చేయడం, అదే నీటిని వెనక్కి రప్పిస్తూ మళ్లీ విద్యుత్ ఉత్పత్తి చేయడం౫% దీని స్పెషాలిటీ. సూర్య రష్మి ఉన్నంతవరకు సౌర విద్యుత్, పవన్ విద్యుత్, రాత్రి వేళల్లో హైడల్ పవర్ ప్రొడక్షన్. ఇలా మూడు రకాల విద్యుత్ ప్రత్తిని ఒకే చోట చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.ఏపీలో వ్యవసాయ రంగానికి ప్రస్తుతం ఉపయోగిస్తున్న విద్యుత్తులో ఏకంగా 50 శాతం విద్యుత్ ఉత్పత్తి ఒకే చోట జరగడం దీని స్పెషాలిటీ అని సాక్షాత్తు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీడియా ముందర చెప్పడం విశేషం. ఇప్పటికే 10,000 కోట్లకు పైగా ఖర్చు చేశారని, మరో 14 వేల కోట్లు ఖర్చు చేయాల్సి ఉందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇప్పటికే గ్రీన్ కో ఓర్వకల్, గని తదితర ప్రాంతాలలో భారీ ఎత్తున సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంది. ఈ మొత్తం ప్రాజెక్టుని పవన్ కళ్యాణ్ ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. దాదాపు 1000 ఎకరాలకు పైగా అటవీ భూములు ఇందులో ఉన్నాయని, కేంద్ర ప్రభుత్వ అనుమతితో నెల్లూరు జిల్లాలో అటవీ శాఖకు అంతే స్థాయిలో భూములు ఇవ్వడం జరిగిందని పవన్ కళ్యాణ్ వివరించారు. మరికొంత అటవీ భూములపై రెవెన్యూ అటవీ శాఖ మధ్య వివాదం నడుస్తున్నందున పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదన పంపినట్లు కూడా పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు గనుక పూర్తి అమలు లోకి వస్తే విద్యుత్ సమస్య చాలావరకు పరిష్కారం అవడమే కాకుండా. ఇతర ప్రపంచ దేశాలకు కూడా విక్రయించే లా ప్రయత్నం చేస్తామని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.విద్యుత్ ఉత్పత్తితో పాటు.. చూడటానికి చాలా అద్భుతంగా ఉందని ప్రపంచ పర్యాటక కేంద్రంగా కూడా దీనిని చేసే ప్రయత్నంలో పరిశీలిస్తామని ఉప ముఖ్యమంత్రి చెప్పడం చర్చనీయంకంగా మారింది. పవన్ కళ్యాణ్ వచ్చి మీడియంలో చెప్పే వరకు బయట ప్రపంచానికి ఇంత ప్రాజెక్టు ఉందా? అనే విషయం కూడా చాలామందికి తెలియదు. ఇప్పుడైనా ఇంత భారీ ప్రాజెక్టు బయటి ప్రపంచానికి కనిపిస్తుండటం ఆసక్తికరంగా మారింది.

**జగన్ శంకుస్థాపన..**

అయితే.. ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ పునరుత్పాదక ఇంధన నిల్వ ప్రాజెక్టుకు కర్నూలులో 2022లో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. 5230 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే లక్ష్యంతో గ్రీన్‌కో గ్రూప్ చేపట్టిన ఈ ప్రాజెక్టు చరిత్రలో నిలుస్తుందంటూ పేర్కొన్నారు.

## జగన్ పై అమిత్ షా విమర్శలు- షర్మిల దిమ్మతిరిగే కౌంటర్ ..!



అమరావతి : ఏపీలో గత వైసీపీ పాలనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తాజాగా చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి. ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన అమిత్ షా అప్పట్లో విధ్వంసం జరిగిందంటూ చేసిన వ్యాఖ్యలపై ఏపీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల తీవ్రంగా మండిపడ్డారు. అమిత్ షా వ్యాఖ్యలు ఊసి ఊసరవెల్లి సైతం సిగ్గు పడుతుందన్నారు. ఐదేళ్లలో విధ్వంసం జరుగుతుంటే ఢిల్లీలో కూర్చుని వేడుక చూశారా అని అమిత్ షాను షర్మిల ప్రశ్నించారు.రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం పనులను ఆపితే జగన్ ను అడిగారా అని షర్మిల అమిత్ షాను నిలదీశారు. రాజధాని లేని రాష్ట్రంగా 5 ఏళ్లు పాలన చేస్తుంటే కేంద్రానికి కనిపించలేదా అని ప్రశ్నించారు. ఇష్టారాజ్యంగా రూ.10లక్షల కోట్లు అప్పులు చేస్తుంటే విధ్వంసం జరుగుతున్నట్లు అనిపించలేదా అని అడిగారు. సొంత బాబాయి హత్యకేసులో ఢిల్లీ స్థాయిలో న్యాయం కోసం పోరాటం చేస్తుంటే.. కేంద్ర హోం శాఖ మంత్రిగా మౌనంగా ఎందుకున్నారంటూ కడిగేశారు.భారీ స్థాయిలో అవినీతి జరుగుతుంటే ఒక్కటైనా బయటపెట్టారా అని అమిత్ షాను షర్మిల ప్రశ్నించారు. 5 ఏళ్లపాటు జగన్ మీకు దత్తపుత్రుడని, ఆడించినట్లు ఆడే తోలుబొమ్మ అని షర్మిల తెలిపారు. పార్లమెంట్‌లో మీ బిల్లులకు మద్దతు పలికే రబ్బర్ స్టాంప్ అన్నారు. రాష్ట్రంలో సహజ వనరులను 'మోదానీ'కి దోచిపెట్టే ఏజెంట్ అని ఆరోపించారు. మీ ఇష్టారాజ్యంగా 5 ఏళ్లు వైసీపీని వాడుకొని, రాష్ట్ర సంపదను దోచుకొని, ఇప్పుడు విధ్వంసం జరిగిందని ముసలి కన్నీరు కార్చితే నమ్మే అమాయకులు రాష్ట్ర ప్రజలు కారన్నారు.2019-2024 మధ్య జరిగిన విధ్వంసంలో కర్త జగన్ అయితే.. కర్మ, క్రియ బీజేపీ ప్రభుత్వమే అని షర్మిల తెలిపారు. 10 ఏళ్ల పాటు విభజన హామీలు నెరవేర్చకుండా మోసం చేసి, ఇప్పుడు అండగా ఉంటాం. రూ.3లక్షల కోట్లు ఇస్తాం.. పూర్వవైభవం తెస్తామనే మీ మాటలు మరో మోసానికి నిదర్శనం అన్నారు. మీ వ్యాఖ్యలకు కట్టుబడి ఉంటే, మీకు దమ్ముంటే గత 5 ఏళ్ల వైసీపీ పాలనపై వెంటనే కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని అమిత్ షా ను షర్మిల డిమాండ్ చేశారు.

# The silent epidemic: The untold story of gender inequality against men in India




Indian society, long entrenched in patriarchy and gender inequality against women, is now grappling with an overlooked dimension of the issue—gender inequality against menIndian society has always been dominated by patriarchy and gender inequality against women. However, the two recent suicides of a techie and a head constable, both alleging extortion and harassment by their estranged wives and families, point to a highly skewed, female-oriented and obsolete legal framework. Gender inequality largely remains a half-told story, deprived of the male counterpart. The legal system in India favours women with the dowry laws in India being specifically highly discriminatory. As per section 113B of the Indian Evidence Act, 1872 (now Bhartiya Saksham Adhiyam, 2023) if a married woman commits suicide within 7 years of marriage, it is assumed that the husband or his family abetted suicide, while the same does not apply to women. Marriage litigation experts claim that when women file complaints against their husbands and families, the dynamics of abuse and unclear documentation frequently make these cases highly complex and a woman's statement is usually considered at face value, creating a significant imbalance in the legal process.Additionally, females also get a preference in the custody of children especially in younger ages below 5 years, in most divorce cases, as per the Hindu Minority and Guardianship Act, 1956. According to the National Crime Records Bureau (NCRB) 2022 data, men accounted for 1,22,724 suicides out of a total of 1,70,896.This is 71.81 per cent of all suicides. The data also highlights that a man commits suicide every 4.45 minutes while a woman every 9 minutes. Moreover, the rate of suicide among married men is three times that of married women. In 2021 as many as 81,063 married men committed suicide while the women's figure stood at 28,660.Family problems and marriage-related issues were the leading causes of suicide in metropolitan cities, accounting for 32.5 per cent of the cases. Gender inequality towards men finds limited discussions both culturally and in academic research, not just in India but globally. However, a closer look at the facts reveals a biased feminist societal structure predominantly.According to the founder of a Delhi-based organisation, Purush Ayog, society stereotypes assume that 'males cannot be victims', which leads to ignorance and neglect of the issues facing them. A study by Stoet and Geary, 2019 for 134 countries claimed that men were more disadvantaged in 91 (68 per cent) countries than women. They argued that the Global Gender Gap was flawed, due to lopsided measuring techniques, which did not include situations where men are disadvantaged, due to the absence of literature. Another study in France found that discrimination against men in female-dominated workplaces is more prevalent than discrimination against women in male-dominated workplaces. Similar examples of reverse sexism, with anti-male prejudice are vastly prevalent, but ironically barely quoted.The mental health research is also focussed on women, and scholars warn of the problems faced by men as a 'silent epidemic'. In the legal framework, the female culprits are less likely to have longer and more stringent imprisonment for similar crimes. Women's liberalisation and empowerment are necessary for a progressive social structure and developed economy. Still, a gender-equal status should not be thrived at the cost of male exploitation.In modern-day society, with evolving gender roles and relationships; better education and awareness; and a feminism gaining force, balanced matrimonial laws are more pertinent than ever. The government must consider amending marriage laws to include prenuptial agreements to address financial complexities, disputes, and legal rights.

# When elephants roamed beyond: A remarkable journey through China

A historic event captivated the world as a herd of 15 wild elephants embarked on a 500-km journey from Xishuangbanna to the bustling city of Kunming Some time back an extraordinary event unfolded in China: for the first time in recorded history, a herd of 15 wild elephants embarked on an unprecedented journey. Leaving their natural habitat in Xishuangbanna (commonly referred to as Banna), the elephants traveled over 500 kilometers to Kunming, the capital of Yunnan Province. Xishuangbanna, an autonomous prefecture for the ethnic Dai people, lies in the southernmost part of Yunnan, bordering Myanmar and Laos.This remarkable migration captured the attention of the world, with live 24/7 broadcasts and drones following their every move. The Chinese authorities, committed to the conservation of these majestic creatures, responded with care rather than confrontation.However, their journey caused panic among local residents, who abandoned their homes in fear. Despite trampling crops and cornfields along the way, the elephants did not harm any humans. In some instances,



curious jumbos ventured into deserted homes, with one even slipping under a bed. Yet, they remained peaceful throughout their expedition. During their long journey, the elephants maintained their routines, munching on leaves, bathing in mud, and sleeping.In a touching moment, a calf was born mid-journey. Eventually, after weeks of gentle coaxing and careful management, the herd returned to their home in Xishuangbanna.The reasons behind this unusual migration remain unclear. Experts speculate that an inexperienced leader might have led the herd astray, or that they were seeking a new habitat due to environmental changes. While conservation efforts in China have resulted in a gradual increase in the elephant population, these efforts are complicated by human activity. Large-scale commercial rubber cultivation, introduced to Banna, has significantly disrupted the region's rainforest ecosystem.These plantations, consisting of monocultures of Brazilian rubber trees, replace diverse habitats, further encroaching on the elephants' range. Asian elephants, an endangered species, number only about 300 in the wild in China, primarily in Banna.Protecting these animals is a national priority. Emergency workers and volunteers were mobilised during the migration, providing tonnes of corn, pineapples and other food to ensure both the safety of the elephants and the local population. Trucks and drones were deployed to guide the animals along safe paths, offering them a feast akin to a celebratory banquet. Xishuangbanna is a biodiversity hotspot, home to a wide variety of flora and fauna.The region's tropical climate and historical isolation have preserved its rich ecosystems. In addition to Asian elephants, the area supports other endangered species such as green peacocks, wild oxen, and monkeys. The Wild Elephant Valley Forest Park, located 47 kilometers north of Jinghong city, serves as a key conservation site. Spanning 369 hectares, this park provides a haven for wildlife and a unique opportunity for visitors to observe elephants.The reserve features observation towers, allowing visitors to watch wild elephants bathing, playing, and strolling. A cableway provides breathtaking views of the valley, while the park's elephant-domestication school entertains visitors with performances by trained elephants, including dancing, headstands, and football tricks. Looking ahead, the Chinese government plans to establish an Asian Elephant Breeding Centre in Banna to further conservation efforts. These initiatives aim to protect not only the elephants but also the rich biodiversity of this unique region, ensuring a harmonious coexistence between humans and wildlife.

# LPG subsidies: Give it to the poor and needy

As state-owned oil companies grapple with massive losses from selling LPG below cost, the Govt is set to allocate Rs 35,000 crore in subsidies to mitigate the financial burdenDuring the current financial year (FY) 2024-25, the state-owned Indian Oil Corporation Ltd (IOC), Bharat Petroleum Corporation Ltd (BPCL), and Hindustan Petroleum Corporation Ltd (HPCL) are expected to incur an under-recovery of Rs 19,550 crore, Rs 10,400 crore and Rs 10,570 crore respectively on sales of LPG to household consumers. To make up for this loss totalling Rs 40,500 crore, the Union Government is likely to provide a subsidy of Rs 35,000 crore. In the Budget for 2025-26, to be presented on February 1, 2025, Finance Minister Nirmala Sitharaman will make a provision of Rs 10,000 crore in the revised estimate (RE) for the current FY and the remaining Rs 25,000 crore in the budget estimate (BE) for 2025-26.The under-recovery arose because these corporations sold LPG for Rs 803 per 14.2-kg cylinder against the cost of supplying at the retail point being higher. The cost is calculated as the refinery-gate price or RGP (taken as import parity price or IPP and export parity price or EPP in the ratio of 80:20) plus freight, marketing costs, marketing margin, dealers' commission, and taxes and duties. During the current FY, the cost is Rs 1043 per cylinder, and the loss is Rs 240 per cylinder which on total sales of 169 crore cylinders would be Rs 40,500 crore. Modi -government had stopped giving subsidies on LPG during FY 2021-22. Then, how come, it continues to make huge payments from the budget? LPG is an environment and human-friendly fuel that meets the needs of millions of households (HHs).Subsidy on LPG ought to be given only to those HHs who are poor. The government also needs to track the income status of the beneficiaries and withdraw support from those who become better off and can pay cost-based prices. Ignoring these cardinal principles, the subsidy was given to anyone who had an LPG connection. It went to all and sundry including the rich. The poor who alone should have got it sat at the bottom. According to the Economic Survey (2015-16), only 0.07 per cent of LPG subsidies in rural areas went to a fifth of the poorest households. In urban areas, the poorest fifth got only 8.2 per cent.A lot of subsidies went to fake beneficiaries or the diversion of stocks (albeit subsidised) of LPG cylinders to hotels, restaurants, and other commercial users. Despite lacking sound justification, sheer populism drove politicians to give subsidies to all and sundry. They found ways to give it without taking the burden on the Centre's balance sheet. Initially, the subsidy on LPG (besides petrol and diesel) was cross-funded/subsidised by charging more on the sale of other products such as fuel oil, naphtha, ATF, etc. hence, no burden on the budget. In 2002-03, the Vajpayee-led NDA government ended the above system and decided to give subsidies on these products directly from the budget with the intent to eventually disband them. But, that was not to be.The UPA government which took charge in 2004, even while continuing with subsidised sales, used disingenuous methods such as the issue of oil bonds to IOCL/BPCL/HPCL (instead of losses incurred by them due to selling these products at below-cost prices), and sale of domestic crude oil by stated owned upstream oil and gas companies viz. Oil and Natural Gas Corporation (ONGC) and Oil India Limited (OIL), etc. at a discounted price to these fuel refiners-cum-retailers.In June 2010, petrol was decontrolled followed by diesel in November 2014. As for LPG, the Kelkar Committee recommended the removal of 25 per cent of the subsidy in 2012-13 and 75 per cent in the following two years. Modi Government which took charge in May 2014, started acting on it but in a calibrated manner. On January 1, 2015, it launched a direct benefit transfer (DBT) of subsidy. Under DBT, oil PSUs deliver the cylinder to the beneficiaries at a full cost-based price and follow it up by depositing a subsidy in the beneficiary's account.In turn, they claim reimbursement of the subsidy amount from the Centre. This helped in eliminating fake beneficiaries and curbing misuse that was inherent in the erstwhile system wherein subsidy was embedded in the price. But, the government couldn't muster the courage to trim the number of beneficiary HHs sans Modi requesting the rich to give up on their own. The FY 2020-21 was a boon, viewed from a subsidy angle. In that year, there was a steep decline in international prices (due to the COVID-19 pandemic) leading to a fall in the cost of supplying an LPG cylinder to a low of Rs 600; hence, it could be given to all HHs at Rs 600 requiring no subsidy support. The BE of Rs 36,000 crore for that year was used largely to clear past dues of oil PSUs and provide free gas connections under the Pradhan Mantri Ujjwala Yojana (PMUY).During 2021-22 when the international price rose due to waning COVID and demand revival, the cost of LPG zoomed to over Rs 900 per cylinder.This prompted the government to give subsidies but only to the PMUY beneficiaries. They were 9.6 crore out of a total of 33 crore HHs. It spent Rs 14,000 crore during that year. During 2022-23, it spent Rs 9,170 crore. But, this doesn't tell the full story. From June 2020 to June 2022, the government had asked the three fuel retailers namely IOCL/BPCL/HPCL to sell LPG at a price below cost and gave them a one-time grant of Rs 22,000 crore to compensate for the losses incurred in 2021-22 and 2022-23 (against under-recovery of Rs 28,250 crore).This was nothing but subsidy (albeit 'hidden') given to all and sundry, and not just PMUY beneficiaries. In the Budget for 2023-24, it kept the BE for LPG subsidy at Rs 2,257 crore. As in the previous two years, that allocation was meant to cover subsidy to PMUY beneficiary HHs @ Rs 200 per cylinder for up to 12 refills per year. However, to benefit all the 33 crore HHs, on August 29, 2023, the Union Cabinet approved a reduction in the price by Rs 200 per cylinder effective from August 30, 2023, thereby enabling the PSU retailers to sell it at Rs 903 per cylinder (Delhi). Taking 4 fills per HH, @Rs 200 per cylinder, the annual burden comes to Rs 26,400 crore (200x4x33).Since the decision was effective from August 30, 2023, for the remaining seven months of FY 2023-24, the outgo would be around Rs 15,300 crore. On March 9, 2024, the fuel retailers namely IOCL/BPCL/HPCL were asked to cut the price by another Rs 100 per cylinder (courtesy, of general elections) to Rs 803.During the current FY 2024-25, the price has remained unchanged despite the cost remaining at an elevated level. The under-recovery for 2023-24 and 2024-25 thus comes to over Rs 40,000 crore of which the Centre now wants to reimburse Rs 35,000 crore. This and the earlier payment of Rs 22,000 crore for loss incurred by IOCL/BPCL/HPCL during 2021-22 and 2022-23 could have been avoided if only it had stuck to its earlier stance of restricting LPG subsidy only to the poor HHs and keeping it transparent. But, this is unthinkable in the current political climate wherein all decisions based on sound economic logic are hamstrung by populism.

# Need for a unified global strategy against terrorism

Nations must come together to share a common vision and adopt a multilayered approach that prioritises security, innovation and collaborationIn the face of escalating transnational terrorism, there is an urgent need for a comprehensive global anti-terror strategy. Such a plan should involve a shared strategic vision and a unified, multilayered approach to ensure safety and security across borders. To counter the evolving threats, nations must develop a fresh perspective that emphasises mature international cooperation and robust retaliation strategies to deter destabilising activities.



Strengthening International Cooperation

Collaboration among nations is essential to design and implement an integrated strategic framework. This includes pooling development funds, fostering mutual trust and crafting plans to address shared security challenges. India, with its growing prominence on the global stage, is well-positioned to lead such efforts.Its successful handling of key responsibilities—such as the G20 Presidency, leadership in the Quad Group, and chairing organizations like Interpol and the Shanghai Cooperation Organization—demonstrates its capability to drive global strategic initiatives.India's role in enhancing multilayered security cooperation can serve as a model for addressing issues like the financing of terrorism, enhancing policing collaboration, countering cyber threats, and leveraging technological advancements. Tightened border and maritime security measures, coupled with efficient intelligence-sharing, are critical components of this strategy.

Adapting to Evolving Challenges

The nature of global threats has become more severe, with adversaries employing increasingly sophisticated tactics. This calls for an adaptable and proactive approach to strategic policymaking.Nations, particularly in Asia, must diversify their strategies and implement forward-looking recommendations to effectively counter emerging challenges. A modernised approach to safety and security is imperative to outpace organised threats and propaganda-driven terror networks.

Bridging Policy Gaps

A significant gap exists between theoretical strategies and their practical application in countering terrorism. Regional political actors must engage in rigorous policy analysis and embrace innovative approaches to address these shortcomings. More integrated programs that support both military and law enforcement agencies are necessary to strengthen their efficiency in combating propaganda and terror. Community development within regional alliances like the Quad can also foster resilience against destabilising forces.

Addressing Underlying Socio-economic Factors

In a globalised world, the imbalance of power and inequality in the international economy often fuel terrorism. Socio-economic disparities create fertile ground for non-state actors to exploit psychological vulnerabilities and propagate extremist ideologies. To counter this, nations must dismantle the mechanisms that enable the spread of false narratives and ill-intentioned ideologies.

Specialised Counter-Terrorism Frameworks

A robust counter-terrorism strategy must include specialised think tanks and talent development programmes. These institutions can provide tactical expertise, real-time feedback, and innovative solutions to address evolving threats.Interactive communication between intelligence, law enforcement and military branches can further enhance operational efficiency. A modern, vigilant, and assertive network of military, police, and paramilitary forces must replace outdated systems to address the complexities of modern terrorism.

The Path Forward

To combat terrorism effectively, nations must overcome entrenched mindsets and outdated practices. Strategic planning should evolve to address the realities of state-sponsored terrorism and propaganda. Establishing a new consensus on international security and fostering a collaborative global environment are vital for achieving long-term stability.







# మాజీ క్రికెటర్ తో అలా ప్రవర్తించిన రోహిత్ శర్మ - ప్రశంసలు కురిపిస్తోన్న ఫ్యాన్స్



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మపై క్రికెట్ అభిమానులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. 'రోహిత్.. నువ్వు సూపర్' అంటూ తెగ కామెంట్లు చేస్తున్నారు.

**ఎందుకంటే?**

వారం రోజులుగా ఘనంగా నిర్వహిస్తోన్న వాంఖడే స్టేడియం 50 ఏళ్ల వార్షికోత్సవ సంబరాలు ముగిశాయి. సంబరాలకు ముగింపు పలుకుతూ చివరి రోజు జరిగిన కార్యక్రమంలో క్రికెట్ దిగ్గజాలు సునీల్ గావస్కర్, సచిన్ తెందూల్కర్ తో పాటు రవిశాస్త్రి, డయానా ఎడుల్జీ తదితరులు పాల్గొన్నారు. 50వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పోస్టల్ స్టాంప్‌ను కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రత్యేక కార్యక్రమంలో కెప్టెన్ రోహిత్ శర్మ కూడా పాల్గొన్నాడు. ఈ క్రమంలోనే సీనియర్ క్రికెటర్ తో కెప్టెన్ రోహిత్ వ్యవహరించిన తీరు అభిమానులను ఆకట్టుకుంటోంది.

**రోహిత్ ఏం చేశాడంటే?**

సభా వేదికపై మాజీ క్రికెటర్ల కోసం కుర్చీలను కాస్త దూరంగా మూడు వైపులా వేశారు. అయితే రోహిత్ శర్మ వేదిక దగ్గరకు వచ్చే సమయానికి సచిన్, గావస్కర్, ఎడుల్జీ, రవిశాస్త్రి కూర్చొని ఉన్నారు. అప్పుడు రవిశాస్త్రి తన పక్కనే ఉన్న సీటును చూపిస్తూ.. అందులో కూర్చోవాలని సూచించాడు. కానీ అప్పటికే సభ మధ్యలో ఓ రెండు కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. దీంతో అక్కడ కూర్చోవాలని రవిశాస్త్రిని రోహిత్ కోరాడు. అలా మాజీ క్రికెటర్ అయిన రవిశాస్త్రిని గౌరవిస్తూ మధ్యలో కూర్చోబెట్టి ఆ పక్కన రోహిత్ కూర్చొన్నాడు. ఇప్పుడు ఈ వీడియోనే సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. మాజీ క్రికెటర్లకు రోహిత్ ఎలా గౌరవిస్తాడో, ఎంత వినయంగా ఉంటాడో చెప్పడానికి ఇదే నిదర్శనం అంటూ కామెంట్లు చేస్తున్నారు.

**మళ్లీ ట్రోఫీని తీసుకొస్తా**

ఇకపోతే టీ20 ప్రపంచ కప్‌ను టీమిండియా విజయం సాధించిన తర్వాత, ఆ ట్రోఫీని వాంఖడే మైదానానికి తీసుకొచ్చి సంబరాలు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా ఛాంపియన్స్ ట్రోఫీలో విజయం సాధించి, ట్రోఫీని వాంఖడేకు తీసుకొస్తామని మాటిచ్చాడు రోహిత్. మరోసారి 140 కోట్ల మంది ఆశలను దుబాయ్‌కు తీసుకెళ్తోన్నట్లు పేర్కొన్నాడు.

# జగజ్జేతగా భారత్.. 'ఈ విజయం యువతరానికి స్ఫూర్తి'



ఖోఖో ప్రపంచ కప్ తొలి ఎడిషన్ లో ఆతిథ్య భారత్ ఆది పత్యాన్ని ప్రదర్శించింది. అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన గ్రామీణ క్రీడ ఖోఖో వరల్డ్ కప్ టోర్నీలో అదిరే ప్రదర్శన చేసింది. అటు పురుషుల విభాగంలో, ఇటు మహిళల విభాగాంలో రెండింటిలోనూ విజేతగా అవతరించింది.

**మోదీ ప్రశంసలు**

ఈ ఖోఖో ప్రపంచ కప్ సొంతం చేసుకోవడంపై దేశవ్యాప్తంగా క్రీడాభిమానులు పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ క్రమంలోనే భారత జట్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా అభినందించారు. ఈ విజయం యువతరానికి స్ఫూర్తిని ఇస్తుందని ఎక్స్ వేదికగా రాసుకొచ్చారు.

**అమ్మాయిల దూకుడు**

మహిళల ఫైనల్లో భారత జట్టు 78-40తో నేపాల్‌ను ఓడించింది. ఆట ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన మన అమ్మాయిలు.. చివరి వరకు జోరు ప్రదర్శించారు. కెప్టెన్ ప్రియాంక ఇంగ్లే, వైష్ణవి మంచిగా రాణించడం వల్ల ఆధిక్యంలోకి వెళ్లింది. ఈ క్రమంలోనే టైటిల్‌ను సొంతం చేసుకుంది.

**మొదటి నుంచే ఎటాకింగ్ గేమ్**

పురుషుల విభాగంలో భారత జట్టు 54-36తో నేపాల్‌పై గెలుపొందింది. ప్రారంభంలోనే ఎటాకింగ్ గేమ్ ఆడిన భారత జట్టు 26-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. అయితే ఆ తర్వాత నేపాల్ కాస్త ప్రతిఘటించింది. అయినా దూకుడు కొనసాగించిన భారత్.. చివరికి టైటిల్ ను దక్కించుకుంది.

# కన్నప్ప న్యూ సర్ ప్రైజ్: ఇది పరమశివుని తాండవం




మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ, ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న భారీ చిత్రం "కన్నప్ప" ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా స్థాయిలో భారీ బడ్జెట్ తో రూపొందుతున్న ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్‌లు ప్రతి వారం విడుదలవుతున్నాయి. అలాగే వచ్చిన ప్రతీ అప్డేట్ కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారుతోంది. తాజాగా బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ శివుడిగా కనిపిస్తున్న పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది.ఈ చిత్రం మంచు విష్ణు కెరియర్‌లోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రాజెక్టుగా భావిస్తున్నారు. అన్ని ఇండస్ట్రీల నుంచి ప్రముఖ తారాగణాన్ని తీసుకురావడం ద్వారా చిత్రానికి పాన్ ఇండియా హావభావాన్ని జతచేశారు. ఇందులో అక్షయ్ కుమార్, మోహన్ లాల్, ప్రభాస్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్ తదితర ప్రముఖులు తమ పాత్రలతో ఆకట్టుకునేలా కనిపించబోతున్నారు. ఈ చిత్రాన్ని అవా ఎంటర్టైన్మెంట్స్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ బ్యానర్లపై అత్యంత గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు.ప్రాజెక్ట్ ప్రమోషన్లలో ప్రత్యేక శ్రద్ధ పెట్టిన విష్ణు, ప్రతీ సోమవారం కొత్త అప్‌డేట్‌ను అభిమానులకు అందిస్తున్నారు. గత వారం కాజల్ అగర్వాల్ పార్వతీ దేవిగా కనిపించిన పోస్టర్‌కి భారీ స్పందన వచ్చింది. ఇప్పుడు, శివుడిగా అక్షయ్ కుమార్ పోస్టర్ విడుదల చేయడం చిత్రంపై అంచనాలను మరింత పెంచింది. ఆ పోస్టర్‌లో అక్షయ్ శివతాండవం చేస్తూ, త్రిశూలం చేతబట్టిన దృశ్యం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అలాగే కన్నప్ప సినిమాలో ప్రభాస్ ప్రత్యేక పాత్రలో నటిస్తుండటం కూడా అభిమానుల్లో భారీ ఆసక్తిని పెంచుతోంది. నంది దేవుడిగా ప్రభాస్ తన ప్రత్యేక పాత్రలో దాదాపు 20 నిమిషాలపాటు కనిపించనున్నట్లు సమాచారం. అంతే కాకుండా, మోహన్ లాల్ వంటి దిగ్గజ నటులు కూడా ఈ చిత్రంలో తమ సత్తా చాటనున్నారు. ఈ భారీ తారాగణంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకోవడం కన్నప్ప టీం లక్ష్యంగా పెట్టుకుంది.కన్నప్ప చిత్రానికి సంబంధించిన టీజర్ ఇప్పటికే విడుదల కాగా, దానిపై వచ్చిన అభిప్రాయాలను గమనించి, కొన్ని మార్పులు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం బెంగళూరు, చెన్నైలో ప్రీ ప్రొడక్షన్ పనులను ముగించడంతో పాటు, ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగిస్తున్న చిత్ర బృందం, ఆడియెన్స్‌లో చిత్రంపై ఆసక్తిని పెంచేందుకు నిరంతరం ప్రయత్నిస్తోంది. ఈ సమ్మర్ కానుకగా ఏప్రిల్ 25న విడుదలకు సిద్ధమవుతున్న "కన్నప్ప" సినిమా, తెలుగు సినీ పరిశ్రమలో మరో వినూత్న ప్రయోగంగా నిలవబోతోంది. అక్షయ్ కుమార్ శివుడిగా కనిపించటం, ప్రభాస్ వంటి స్టార్ నటుల ప్రాధాన్య పాత్రలు ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణగా మారాయి. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ ప్రేక్షకుల అంచనాలను ఏ మేరకు అందుకుంటుందో చూడాల్సిందే.

# 'వార్'లో ఎన్టీఆర్‌ని చూసేది ఎప్పుడంటే..!



ఎన్టీఆర్ మొదటి బాలీవుడ్ మూవీ 'వార్ 2' షూటింగ్ ముగింపు దశకు చేరుకుందని తెలుస్తోంది. ఇటీవల హృతిక్ రోషన్ పాట షూటింగ్‌కి ప్రిపేర్ అవుతున్నట్లుగా పేర్కొన్నాడు. ఎన్టీఆర్‌తో డాన్స్ చేసేందుకు ఎక్కువ కష్టపడుతున్నాను అన్నట్లుగా ఆయన పేర్కొన్నాడు. ఇక యాక్షన్ సన్నివేశాల్లోనూ ఎన్టీఆర్, హృతిక్ రోషన్‌లు తలపడ్డ తీరు అందరికి నచ్చే విధంగా ఉంటుంది అంటున్నారు. ఎన్టీఆర్ మొదటి సారి నటించిన బాలీవుడ్ మూవీ కావడంతో అంచనాలు ఆకాశాన్ని తాకేలా ఉన్నాయి. పైగా ఈ సినిమాలో ఎన్టీఆర్‌ను నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో చూస్తామని తెలుస్తోంది. అదే నిజం అయితే కచ్చితంగా వార్ 2 సినిమా ఎన్టీఆర్‌లోని నట విశ్వరూపం చూపించడం ఖాయం.వార్ 2 లో ఎన్టీఆర్ ఎలా ఉంటాడు అనే విషయమై ఇప్పటి వరకు అధికారికంగా తెలియలేదు. ఆ మధ్య ఒక ఆన్ లొకేషన్ స్టిల్ లీక్ అయ్యింది. కానీ ఫ్యాన్స్ మాత్రం ఎప్పుడెప్పుడు సినిమా నుంచి ఎన్టీఆర్ లుక్ వస్తుందా అని ఎదురు చూస్తున్నారు. వార్ 2 లో ఎన్టీఆర్ కి సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ దాదాపుగా పూర్తి అయ్యాయి అని, పాట చిత్రీకరణతో పాటు ఒకటి రెండు యాక్షన్ సన్నివేశాలు పూర్తి చేస్తే వార్ 2 టీంకి బైబై చెప్పే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. షూటింగ్ పూర్తి కాక ముందే ఎన్టీఆర్ లుక్‌ను రివీల్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారని, అందుకే ఒక పోస్టర్‌ను రెడీ చేశారనే వార్తలు బాలీవుడ్ సర్కిల్స్‌లో ప్రచారం జరుగుతున్నాయి.అయాన్ ముఖర్జీ సినిమాను విభిన్నంగా ప్రమోషన్ చేస్తాడు అనే పేరు ఉంది. అందుకే వార్ 2 సినిమా నుంచి ఎన్టీఆర్ యొక్క లుక్‌ను రివీల్ చేయడం కోసం ఆయన మంచి సందర్భం కోసం వెయిట్ చేస్తున్నాడు. మే నెలలో ఎన్టీఆర్ పుట్టిన రోజు ఉంది. అప్పటి వరకు ఆగకుండా పోస్టర్‌ను ముందే విడుదల చేయడం ద్వారా ఆయన అభిమానుల్లో సినిమాపై అంచనాలు పెంచాలని దర్శకుడు అయాన్ ముఖర్జీ ప్లాన్ చేశాడని తెలుస్తోంది. అందుకే త్వరలోనే ఎన్టీఆర్ వార్ 2 లుక్‌ని రివీల్ చేసే అవకాశాలు ఉన్నాయి. ఇక మే నెలలో పుట్టిన రోజు సందర్భంగా ఎన్టీఆర్ వార్ 2 టీజర్‌ను విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.ఇద్దరు హీరోలు ఈ సినిమాలో నటించారు కనుక వార్ 2 కి రెండు టీజర్‌లు విడుదల చేయనున్నారని తెలుస్తోంది. ఎన్టీఆర్ దేవర సినిమా తర్వాత చేస్తున్న సినిమా ఇదే కావడంతో తెలుగు ప్రేక్షకుల్లోనూ ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. మరో వైపు ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ హీరోగా ఈ నెలలోనే షూటింగ్ ప్రారంభం కాబోతుంది అనే వార్తలు వచ్చాయి. అయితే ఇప్పటి వరకు ప్రశాంత్ నీల్ నుంచి ఎలాంటి క్లారిటీ రాలేదు. త్వరలోనే ఆ విషయమై స్పష్టత వస్తుందేమో చూడాలి. ఎన్టీఆర్-నీల్ సినిమాను వచ్చే ఏడాదిలో విడుదల చేసే అవకాశాలు ఉన్నాయి.

# రవితేజ.. మ్యాడ్.. సూపర్ హీరో



రవితేజ గత ఏడాది ఈగల్, మిస్టర్ బచ్చన్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఆ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచాయి. ప్రస్తుతం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో 'మాస్ జాతర' సినిమాను చేస్తున్న విషయం తెల్సిందే. భాను బోగవరపు దర్శకత్వంలో రూపొందుతున్న మాస్ జాతర సినిమా షూటింగ్ ముగింపు దశకు చేరుకుంది. త్వరలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు నాగవంశీ రెడీ అవుతున్నాడు. విశ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రవితేజ తదుపరి సినిమాను సైతం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌లో చేసేందుకు ఓకే చెప్పారని తెలుస్తోంది.రవితేజ కోసం నిర్మాత నాగవంశీ ఓ సూపర్ హీరో కాన్సెప్ట్‌ని ఎంపిక చేశాడని తెలుస్తోంది. మ్యాడ్ సినిమాతో దర్శకుడిగా విమర్శకుల ప్రశంసలు దక్కించుకోవడంతో పాటు కమర్షియల్ విజయాన్ని సొంతం చేసుకున్న దర్శకుడు కళ్యాణ్ శంకర్ దర్శకత్వంలో రవితేజ సినిమా ఉండబోతుంది. మ్యాడ్ సినిమాకు సీక్వెల్‌గా రూపొందిన మ్యాడ్ 2 సినిమా మార్చి నెలలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. మ్యాడ్ 2 సినిమా విడుదలకు ముందే సితార ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్‌లో వరుసగా మూడో సినిమాకు దర్శకుడు కళ్యాణ్ శంకర్ సైన్ చేశాడని, ఆ సినిమాను రవితేజ హీరోగా చేయబోతున్నాడనే వార్తలు సినీ వర్గాల్లో వినిపిస్తున్నాయి.మ్యాడ్ సినిమాతో యూత్‌ను ఆకట్టుకున్న కళ్యాణ్ శంకర్ మ్యాడ్ 2 తోనూ అదే జోనర్‌లో సినిమాను చేస్తున్నాడు. కచ్చితంగా మ్యాడ్ 2 విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకంను పలువురు వ్యక్తం చేస్తున్నారు. అందుకే దర్శకుడు కళ్యాణ్ శంకర్ చెప్పిన సూపర్ హీరో కాన్సెప్ట్ కి నాగవంశీ, రవితేజ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, అతి త్వరలోనే సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. మ్యాడ్ 2 ఫలితాన్ని బట్టి ఈ సినిమా పట్టాలు ఎక్కేవ అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని సమాచారం అందుతోంది. రవితేజ ప్రస్తుతం 'మాస్ జాతర' సినిమా చివరి దశ షూటింగ్ కి రెడీగా ఉంది. మాస్ జాతర సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి.రవితేజ ఇమేజ్‌కి తగ్గట్లుగా సూపర్ హీరో కాన్సెప్ట్‌తో పాటు ఎంటర్‌టైన్మెంట్‌ను అందించే విధంగా స్క్రీన్‌ప్లే ఉంటుందని అంటున్నారు. సూపర్ హీరో కాన్సెప్ట్‌లకు ఈ మధ్య కాలంలో మంచి డిమాండ్ ఉంది. అందుకే ఈ సినిమా విషయంలో నిర్మాత నాగవంశీ ఆసక్తిగా ఉన్నారని తెలుస్తోంది. రవితేజకు ఇప్పటికే నాగవంశీ మరో సినిమాకు అడ్వాన్స్ ఇచ్చి ఉన్నాడు. అందుకే కళ్యాణ్ శంకర్ చెప్పిన సూపర్ హీరో కాన్సెప్ట్ సినిమాను రవితేజతో చేయడం దాదాపుగా కన్ఫర్మ్ అయ్యింది. మ్యాడ్ హిట్ టాక్ దక్కించుకుంటే ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే రవితేజ - కళ్యాణ్ కాంబోలో సూపర్ హీరో కాన్సెప్ట్‌తో సినిమా పట్టాలెక్కే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM